జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php



చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...

జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాపాలన

న్యూస్ ఈజ్ రైట్

6-2-29/3/12, 3వ అంతస్థు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004

వివరాలకు సంప్రదించండి : 8886022523



సంపుటి 15 సంచిక 72 విశాఖపట్నం శనివారం 27 నవంబరు 2021 8 పేజీలు వెల : 5.00


## రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన మాస్టర్ కీ (అంబేద్కర్) ఛానల్..





హైదరాబాద్(ప్రజాపాలన ప్రతినిధి) : బహుజనులకు రాజ్యాధికారం కొరకు పోరాడుతున్న సోషల్ లీడర్ లతో అంబేద్కర్ ఛానల్ రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రత్యేక చర్చా కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ ఛానల్ డైరెక్టర్ లు ఆరేపల్లి రాజేందర్, ఇనుగాల భీంరావు, నేరేళ్ల కోటేశ్వరరావు లతో పాటు పలువురు సామాజిక, రాజకీయ నాయకులు పాల్గొని ప్రసంగించారు. (మిగతా 2లో..)

## రాజ్యాంగాన్ని కాగితాలకే పరిమితం చేయొద్దు



న్యూఢిల్లీ: రాజ్యాంగాన్ని కాగితాలకే పరిమితం చేయొద్దని కాంగ్రెస్ మాజీ చీఫ్ రాహుల్ గాంధీ అన్నారు. 72వ రాజ్యాంగ దినోత్సవ వేడుకల సందర్భంగా రాహుల్ ఈ వ్యాఖ్య చేశారు. 'న్యాయం, అధికారం అందరికీ సమానంగా ఉండాలి. రాజ్యాంగం కాగితాలకే పరిమితం కాకుండా చూసే బాధ్యత మనందరి పైనా ఉంది. దేశ ప్రజలందరికీ రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు' అని రాహుల్ ట్వీట్ చేశారు.

# మన పిల్లలకు విద్యే కానుక..

**రూపు మార్చుకున్న అంటరానితనం ప్రభావం వల్ల మన పిల్లలు అణగిమణిగి ఉండాలనే దిక్కుమాలిన ఆలోచనతో ఇంగ్లిష్ మాధ్యమంలో చదువులు నేర్చుకోనివ్వకుండా అణగదొక్కుతున్నారు. ఈ పరిస్థితిని రూపు మాపి.. రాజకీయ, ఆర్థిక, సామాజిక న్యాయం చేసే దిశగా అడుగులు వేస్తున్నాం. విద్యాపరంగా సామాజిక న్యాయం చేయాలనే లక్ష్యంతో రైట్ టు ఎడ్యుకేషన్‌ను రైట్ టు ఇంగ్లిష్ మీడియం ఎడ్యుకేషన్‌గా మారుస్తున్నాం.**

**– సీఎం వైఎస్ జగన్**



అమరావతి: రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో ఒకటో తరగతిలో చేరే విద్యార్థి.. 20 ఏళ్ల తర్వాత ప్రపంచంతో పోటీపడి, నిలబడేలా తీర్చిదిద్దేందుకు విద్యా విధానంలో విప్లవాత్మక సంస్కరణలకు శ్రీకారం చుట్టామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి స్పష్టం చేశారు. కేజీ నుంచి డిగ్రీ వరకూ విద్యను హక్కుగా కల్పించామని, మన పిల్లల భవిష్యత్ ఉజ్వలంగా ఉండబోతోందన్నారు. శుక్రవారం శాసనసభలో విద్యారంగంపై జరిగిన చర్చలో ఆయన మాట్లాడారు. రైట్ టు ఎడ్యుకేషన్‌ను రైట్ టు ఇంగ్లిష్ మీడియం ఎడ్యుకేషన్‌గా మార్చే నిర్ణయాన్ని ప్రతి విద్యార్థి తల్లి అభిప్రాయం అడిగాకే తీసుకున్నామన్నారు. పిల్లలకు ఆరేళ్లకే మెదడు 85 శాతం ఎదుగుతుందని పలు అధ్యయనాల్లో వెల్లడైందని.. ఈ నేపథ్యంలో అంగన్‌వాడీ స్థాయి (ప్రీప్రైమరీ నుంచే పిల్లలను ఇంగ్లిష్ మాధ్యమం వైపు మళ్లించేలా సంస్కరణలకు నాంది పలికామని సగర్వంగా చెబుతున్నామన్నారు. సీఎం ఇంకా ఏమన్నారంటే..

ఆరు విభాగాలుగా ప్రభుత్వ స్కూళ్లు

శాటిలైట్ ఫౌండేషన్ స్కూళ్లు (పీపీ–1, పీపీ%--2)

%ఫౌండేషన్ స్కూళ్లు (పీపీ–1 నుంచి రెండో తరగతి వరకు)

%అ% ఫౌండేషన్ ప్లస్ స్కూళ్లు (పీపీ–1 నుంచి ఐదో తరగతి వరకు)

ప్రీ హైస్కూళ్లు (మూడో తరగతి నుంచి 7–8 తరగతుల వరకు)

%అ% హైస్కూళ్లు (3–10 తరగతులు) %అ% హైస్కూళ్లు ప్లస్ (3–12 తరగతులు)

ప్రీ ప్రైమరీ నుంచి డిగ్రీ వరకు ఇంగ్లిష్ మాధ్యమంలోనే బోధిస్తున్నాం. పాఠశాలల్లో సీబీఎస్ఈ సిలబస్‌ను తీసుకొస్తున్నాం. (మిగతా 2లో..)

## స్థానిక సంస్థల కోటాలో ఎన్నిక..

# 11 స్థానాలనూ దక్కించుకున్న వైఎస్సార్‌సీపీ

### 58 మంది ఉన్న మండలిలో వైఎస్సార్‌సీపీ బలం 31కు చేరిక



అమరావతి: స్థానిక సంస్థల కోటాలో శాసనమండలిలోని 11 స్థానాలకు వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శుక్రవారం నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగిసే సమయానికి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు మాత్రమే బరిలో మిగిలారు. పోటీ లేకపోవడంతో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులంతా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఇందుకు సంబంధించిన ప్రకటనను రిటర్నింగ్ అధికారులు లాంఛనంగా జారీ చేయనున్నారు. దీంతో 58 మంది సభ్యులు ఉన్న శాసనమండలిలో వైఎస్సార్‌సీపీ బలం 20 నుంచి 31కు పెరగనుంది.

స్థానిక సంస్థల కోటాలో ఏకగ్రీవంగా ఎన్నికైన ఎమ్మెల్సీలు వీరే..

| జిల్లా | ఏకగ్రీవంగా ఎన్నికైన ఎమ్మెల్సీ |
|---|---|
| విజయనగరం | ఇందుకూరు రఘురాజు |
| విశాఖపట్నం | వరుదు కళ్యాణి, వంశీకృష్ణ యాదవ్ |
| తూర్పుగోదావరి | అనంత ఉదయభాస్కర్ |
| కృష్ణా | తలశిల రఘురాం, మొండితోక అరుణ్‌కుమార్ |
| గుంటూరు | ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు, మురుగుడు హనుమంతరావు |
| ప్రకాశం | తూమాటి మాధవరావు |
| చిత్తూరు | కృష్ణ రాఘవ జయేంద్ర భరత్ |
| అనంతపురం | వై. శివరామిరెడ్డి |

## తొలిసారిగా స్పందించిన నారా భువనేశ్వరి





అమరావతి: శాసనసభలో జరిగిన ఘటనపై టీడీపీ అధినేత చంద్రబాబు సతీమణి భువనేశ్వరి నేడు తొలిసారి స్పందించారు. తనపై చేసిన అనుచిత వ్యాఖ్యల పట్ల స్పందించి నిరసన తెలియజేసిన వారందరికీ ఆమె ధన్యవాదాలు తెలిపారు. తనకు జరిగిన అవమానం మరెవ్వరికీ జరగకూడదు. "నాపై అనుచిత వ్యాఖ్యల పట్ల.. నిరసన వ్యక్తం చేసినవారందరికీ ధ˜న్యవాదాలు. అవమానాన్ని మీ తల్లికి, తోబుట్టువుకి, కూతురికి జరిగినట్లు భావించి.. అండగా నిలబడటం జీవితంలో మర్చిపోలేను. చిన్నతనం నుంచి మా అమ్మానాన్న విలువలతో పెంచారు. నేటికీ మేం వాటిని పాటిస్తున్నాం. విలువలతో కూడిన సమాజం కోసం అందరూ కృషి చేయాలి. కష్టాల్లో ఉన్నవారికి అండగా నిలబడాలి. ఇతరుల వ్యక్తిత్వాన్ని కించపరిచేలా.. గౌరవానికి భంగం కలిగించేలా వ్యవహరించకూడదు. నాకు జరిగిన ఈ అవమానం ఎవరికీ జరగకూడదు" అని భువనేశ్వరి పేర్కొన్నారు.

## రాష్ట్ర సమస్యలను పార్లమెంట్‌లో ప్రస్తావిస్తాం: విజయసాయిరెడ్డి



అమరావతి: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధ్యక్షత వైఎస్సార్‌సీపీ పార్లమెంటరీ పార్టీ సమావేశం ముగిసింది. ఈ భేటీలో త్వరలో ప్రారంభం కానున్న పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో వైఎస్సార్‌సీపీ ఎంపీలు అనుసరించాల్సిన వ్యూహంపై చర్చ జరిగింది. భేటీ అనంతరం వైఎస్సార్‌సీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ వి. విజయసాయిరెడ్డి మీడియాతో మట్లాడుతూ.. రాష్ట్ర సమస్యలను పార్లమెంట్‌లో ప్రస్తావిస్తామని తెలిపారు. సమావేశాల్లో పలు అంశాలపై ఎలా స్పందించాలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దిశానిర్దేశం చేశారని పేర్కొన్నారు. తాము ఏ కూటమిలో లేమని, తమది ప్రజల కూటమి అని సీఎం జగన్ చెప్పారని అన్నారు. రాష్ట్ర ప్రయోజనాలు, ప్రతిష్టను నిలబెట్టేలా పార్లమెంటులో వ్యవహరించాలని సీఎం జగన్ సూచించారని తెలిపారు. పోలవరం నిర్మాణ ఖర్చు రూ. 55 వేల కోట్లు ఆమోదం పొందేలా కృషి చేస్తామని విజయసాయిరెడ్డి తెలిపారు. జాతీయ ప్రాజెక్టులో సాగునీరు, విద్యుత్ కలిపి చూడాలని కోరతామని, జోనల్ కౌన్సిల్‌లో ముఖ్యమంత్రి లేవనెత్తిన 6 అంశాలు పార్లమెంట్‌లో గళమెత్తుతామని చెప్పారు. ఆహార భద్రత చట్టం ద్వారా ఏపీకి అన్యాయం జరుగుతోందని, దాన్ని ఉభయసభల్లో లేవనెత్తుతామని.. తెలంగాణా నుంచి ఏపీకి రావాల్సిన విద్యుత్ బకాయిలు వచ్చేలా కేంద్రంపై ఒత్తిడి తెస్తామని చెప్పారు. వరద బాధితులకు తాత్కాలికంగా రూ. 1000 కోట్లు కావాలని

## శాసనమండలి డిప్యూటీ చైర్‌పర్సన్‌గా జకియా



అమరావతి/రాయచోటి: శాసనమండలి డిప్యూటీ చైర్‌పర్సన్ పదవి తొలిసారి మైనారిటీ మహిళకు దక్కింది. వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ జకియా ఖానమ్ డిప్యూటీ చైర్‌పర్సన్‌గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శుక్రవారం ఆమె పదవీ బాధ్యతలు చేపట్టారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆమెను స్వయంగా కూర్చీ వద్దకు తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఆమె ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం జకియా మాట్లాడుతూ.. ఈ గౌరవప్రదమైన స్థానానికి తనను అర్హురాలుగా గుర్తించి మంచి ఉద్దేశంతో పదవి ఇచ్చినందుకు సీఎం జగన్‌కు రుణపడి ఉంటానన్నారు.

సీఎం జగన్ మహిళా పక్షపతి

మహిళల సంక్షేమ కోసం అనే పథకాలు అమలు చేస్తున్న సీఎం జగన్ మహిళా పక్షపతి అని నిరూపించుకున్నారని ఆమె కొనియాడారు. దేశానికే మన రాష్ట్రం ఆదర్శంగా ఉందన్నారు. ఒక సాధారణ గృహిణిగా ఉన్న తనకు సముచిత స్థానాన్ని కల్పించినందుకు మైనార్టీలందరూ హర్షించారని ఆమె పేర్కొన్నారు. మైనార్టీల సామాజిక, ఆర్టిక, రాజకీయ ఎదుగుదలకు తోడ్పడుతానని ఆమె భరోసా ఇ?చ్చారు.

కాగా వైఎస్సార్ జిల్లా రాయచోటిలో మైనార్టీ వర్గాలకు ఎమ్మెల్సీ స్థానం ఇస్తానని హామీ ఇచ్చిన సీఎం వైఎస్ జగన్ తన మాట నిలబెట్టుకున్నారు. ఈక్రమంలో రాయచోటికి చెందిన జకియా ఖాన్మ్‌కు ఎమ్మెల్సీ పదవి ఇచ్చారు. మరో అడుగు ముందుకు వేసి ఆమెకు శాసనమండలి డిప్యూటీ చైర్‌పర్సన్‌గా అవకాశం కల్పించారు.

జకియా ఖానమ్ నేపథ్యమిది..

పేరు: మయాన జకియా ఖానమ్
భర్త: దివంగత ఎం. అఫ్జల్ ఖాన్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్
సంతానం: ముగ్గురు కుమార్తెలు,
ఒక కుమారుడు
చదువు: ఇంటర్మీడియెట్
పుట్టిన తేది: జనవరి 01, 1971
స్వస్థలం: రాయచోటి, వైఎస్సార్ జిల్లా
రాజకీయ నేపథ్యం: ఎమ్మెల్సీ (ఆగస్టు 20, 2020 నుంచి)


**Master Key TV**
**(Ambedkar TV Channels)**

మీ నియోజకవర్గంలో టీవీ ఛానల్ కు మీరే ఓనర్ కావాలనుకుంటున్నారా..?
అయితే రండి.... మాస్టర్ కి టీవీ ఛానల్ పిలుస్తోంది

పూలే అంబేద్కర్ రాజ్యాధికారం సాధించాలంటే అంబేద్కర్ భావజాలంతో పనిచేసే సోషల్ లీడర్స్ ( BC,SC,ST, అభ్యుదయ వాదులు,దళిత రత్నం)కు, నియోజకవర్గం ప్రజలతో మమేకమై ఎవరైతే అవినీతి, అక్రమాలపై అలుపెరగని పోరాటం చేస్తారో..
అట్టి వారికి .... మాస్టర్ కి టీవీ (అంబేద్కర్ TV ) ఛానల్ అవకాశం కల్పిస్తుంది

అసెంబ్లీ కంటెంట్ ఓనర్/ కోఆర్డినేటర్ గా నియామకం అయితే వచ్చే లాభాలు:

1. మీ ఆలోచనలకు అక్షరరూపంమిచ్చి మీ ఆశయాలకు అనుగుణంగా మీ నియోజకవర్గంలో మీ గొంతును బలంగా వినిపించే అవకాశం కల్పిస్తున్నాం.
2. కంపెనీ ఐడి ఇవ్వబడును.
3. ఛానల్ లోగో ఇవ్వబడును.
4. 30,000/- పారితోషకం ఇవ్వబడును. (for Financial year calendar only)
5. రిపోర్టర్స్ కు 30,000/- పారితోషికం ఇవ్వబడును.(for Financial year calendar only)
6. 1000 క్యాలెండర్స్ ఇవ్వబడును.
7. సంవత్సర కాలంపాటు రోజుకు ఒక వార్త ప్రచారం చేయబడును.
8. ఒక సంవత్సర కాలంపాటు మా చానల్ తరపున ఆ నియోజకవర్గం మీద వార్తా హక్కును కల్పించబడును.
9. రిపోర్టర్ ను అపాయింట్ చేసుకునే అధికారం ఇవ్వబడును.
10. మీరు అపాయింట్ చేసిన రిపోర్టర్ కి యాడ్స్ మీద 25% ప్యాకేజీ అయితే 40% కమిషన్ ఇవ్వబడును.
11. రిపోర్టర్ చేసిన బిజినెస్ మీద మీకు10% కమిషన్ ఇవ్వబడును.

అసెంబ్లీ కంటెంట్ ఓనర్/ కోఆర్డినేటర్ గా నియామకం అయితే చేయవలసిన విధులు:
2,52,000/- విలువచేసే ఫైనాన్షియల్ ఇయర్ క్యాలెండర్ చేయవలెను.

# మన పిల్లలకు విద్యే కానుక..

(మొదటి పేజీ తరువాయి)

. ప్రతి 20 మంది విద్యార్థులకు ఒక టీచర్ ఉండేలా చర్యలు తీసుకుంటున్నాం. మూడో తరగతి నుంచి ప్రతి సబ్జెక్టుకూ ప్రత్యేక టీచర్‌ను నియమిస్తున్నాం.

జూన్‌లో అమ్మ ఒడి, విద్యా కానుక పిల్లలను పాఠశాలలకు పంపేలా తల్లులను ప్రోత్సహిస్తూ జగనన్న అమ్మ ఒడి పథకం కింద రూ.15 వేల చొప్పున రెండేళ్లలో 1 నుంచి 12వ తరగతి చదివే విద్యార్థుల తల్లుల (44.50 లక్షల మంది) ఖాతాల్లో రూ.13,023 కోట్లు జమ చేశాం. దీని వల్ల 85 లక్షల మంది విద్యార్థులకు లబ్ధి చేకూరుతోంది. 75 శాతం హాజరు ఉంటేనే అమ్మ ఒడి పథకానికి అర్హులు. జూన్‌లో తల్లుల ఖాతాల్లో డబ్బు జమ చేస్తాం. గత ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకానికి ఏటా రూ.515 కోట్లు మాత్రమే ఖర్చు చేసేది. భోజనంలో నాణ్యత ఉండేది కాదు. ఇప్పుడు జగనన్న గోరుముద్ద పథకం కింద చిక్కీతో పాటు వేర్వేరు ఆహార పదార్థాలు రుచికరంగా, నాణ్యంగా ఉండేలా చర్యలు తీసుకున్నాం. ఈ పథకం కోసం ఏటా రూ.1,600 కోట్లు ఖర్చు చేస్తున్నాం.

విద్యార్థులకు మూడు జతల యూనిఫామ్ (కుట్టు కూలితో కలిపి), బైలింగ్వల్ పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు, బూట్లు, సాక్సులతో కలిపి జగనన్న విద్యా కానుక కింద ఉచితంగా అందిస్తున్నాం. ఈ పథకానికి రెండేళ్లలో రూ.1,437 కోట్లు ఖర్చు చేశాం.

పాఠశాలల రూపురేఖలు మారుస్తున్నాం

2009 నుంచి 2019 వరకు ప్రభుత్వాలు చదువును కొనుక్కొనేలా ప్రైవేటు సంస్థలకు పట్టం కట్టి.. ప్రభుత్వ పాఠశాలలను నిర్వీర్యం చేశాయి. ఇప్పుడు నాడు-నేడు కింద 57,189 ప్రభుత్వ పాఠశాలలు, 3,280 హాస్టళ్లను కార్పొరేట్‌కు దీటుగా అభివృద్ధి చేస్తున్నాం. శిథిలావస్థకు చేరిన పాఠశాలల రూపురేఖలు సమూలంగా మార్చి.. కనీస మౌలిక సదుపాయాలు కల్పించాం. తొలి విడతగా 15,715 పాఠశాలను నాడు-నేడు కింద అభివృద్ధి చేయడానికి రూ.3,669 కోట్లు ఖర్చు చేశాం. పాఠశాలల్లో 24 గంటల నీటి సౌకర్యం ఉండే టాయిలెట్లను నిర్మించడమే కాకుండా.. వాటిని శుభ్రంగా నిర్వహించడానికి అమ్మ ఒడి ద్వారా ఇచ్చే రూ.15 వేలలో రూ.వెయ్యిని తల్లులే టాయిలెట్ నిర్వహణ ఫండ్‌గా ఇచ్చే గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం. టాయిలెట్ల నిర్వహణకు పెట్టే ప్రతి రూపాయి రూ.34 విలువైన ఫలితం ఇస్తుందని డబ్ల్యూహెచ్‌వో నివేదిక స్పష్టం చేస్తోంది. వీటన్నింటి వల్ల ప్రభుత్వ పాఠశాలల్లో అధిక శాతం విద్యార్థులు చేరుతున్నారు.

ఉన్నత చదువులకు అండగా నిలిచాం

బీటెక్, డిగ్రీ వంటి ఉన్నత చదువులు చదివినప్పుడే.. ఆ కుటుంబం పేదరికం నుంచి బయటపడుతుందనే లక్ష్యంతో దివంగత వైఎస్ రాజశేఖరరెడ్డి ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని ప్రవేశపెట్టారు. ఆ తర్వాతి పాలకులు ఆ పథకాన్ని నిర్వీర్యం చేశారు. మనందరి ప్రభుత్వం రాగానే మూడు దశల్లో పూర్తి ఫీజును తల్లుల ఖాతాలకు రీయింబర్స్ చేస్తున్నాం. ఈ రెండేళ్లలో ఈ విద్యాదీవెన పథకానికి రూ.5,573 కోట్లు ఖర్చు చేశాం.

హాస్టల్ ఖర్చుల కోసం ఐటీఐ చదివే పిల్లలకు రూ.పది వేలు, పాలిటెక్నిక్ చదివే పిల్లలకు రూ.15 వేలు, డిగ్రీ చదివే పిల్లలకు రూ.20 వేల చొప్పున విద్యా దీవెన పథకం కింద వారి తల్లుల ఖాతాల్లో జమ చేస్తున్నాం. ఈ రెండేళ్లలో రూ.2,270 కోట్లు ఇచ్చాం.

వచ్చే సంవత్సరం.ఈం అమ్మ ఒడి, వసతి దీవెన డబ్బులు వద్దు.. పిల్లలకు ఉపయోగపడేలా ల్యాప్ టాప్‌లు ఇవ్వండి అని తల్లులు కోరితే.. బయట రూ.25వేల నుంచి రూ.27 వేల ధర పలికే ల్యాప్ టాప్‌లను తక్కువ ధరకే అందిస్తాం. టెండర్లు, రివర్స్ టెండర్ నిర్వహించడం వల్ల నాణ్యమైన ల్యాప్ టాప్‌లు రూ.18 వేల నుంచి రూ.18,500 వస్తాయని అనుకుంటున్నాం. ఇవి బాగోలేకపోతే.. సచివాలయంలో ఇస్తే వారం రోజుల్లో కొత్త ల్యాప్ టాప్ ఇచ్చేలా నిబంధన పెట్టాం.

ఉద్యోగం, ఉపాధినిచ్చేలా (జాబ్ ఓరియెంటెడ్) డిగ్రీ, బీటెక్ వంటి ఉన్నత విద్యలలో మార్పులు తీసుకొస్తాం. స్కిల్ డెవలప్‌మెంట్ కాలేజీలు, జిల్లాలోని పరిశ్రమలను అనుసంధానం చేసస్తూ అప్రెంటిస్‌షిప్‌ను తప్పనిసరి చేస్తూ జాబ్ ఓరియెంటెడ్ కోర్సులుగా ఉన్నత విద్యను మార్చే గొప్ప కార్యక్రమాన్ని చేపట్టాం.





## రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన మాస్టర్ కీ (అంబేద్కర్) ఛానల్..

**ఇనుగాల భీంరావు మాట్లాడుతూ..**



దేశానికి స్వాతంత్ర్యం వచ్చాక కూడా పేదలు పేదలుగానే ఉండడానికి కారణం బహుజనులకు రాజ్యాధికారం దక్కకపోవడమే అన్నారు. మానసిక పరిపక్వత లేకపోవడం,మనిషిని మనిషి గా చూడలేక పోవటమే పేదరికానికి కారణం అన్నారు. బహుజన మేధావుల మౌనం మంచిది కాదన్నారు, ఓటు విలువ తెలుసుకుని బహుజనులు రాజ్యాధికారం దక్కించుకోవాలన్నారు.నాడు రామ్ విలాస్ పాశ్వాన్ సహకారంతో ఎస్ సి,ఎస్ టి లపై దాడులు జరుగకుండా చట్టం తేవడంలో సఫలీకృతులయ్యారన్నారు.బీసీ సోదరులు ముందుకు వచ్చి బహుజనులకు న్యాయం చేయడానికి పోరాడాలన్నారు.ఎస్ సి,ఎస్ టి,బీసీ,మైనారిటీల ఐక్యత తోనే బహుజనులకు రాజ్యాధికారం సాధ్యం అవుతుందన్నారు.

**నేరెళ్ల కోటేశ్వరరావు మాట్లాడుతూ ...**

ప్రపంచ దేశాలన్నింటిలో కూడా అతి పెద్దదైన రాజ్యాంగం మనదేనన్నారు.రాజ్యాన్నేలే రాజులు రాణుల సంతానం గా కాకుండా ప్రజల లో నుండి వచ్చే రోజులు ఇకనుండి రానున్నాయని ఆనాడే అంబేద్కర్ చెప్పాడన్నారు. జోగ్ నాధ్ మండల్ లాంటి మహనీయుడి వల్లే అంబేద్కర్ రాజ్యాంగాన్ని రాసే అవకాశం దక్కిందన్నారు.

**పార్స్ కేంద్ర కోశాధికారి డి.దేవదాసు మాట్లాడుతూ..**

రాజ్యాంగం అంటేనే దేశాన్ని ఎలా నడపాలో,నాయకులను ఎలా ఎన్నుకోవాలో ఏ ఏ విధానాలు పాటించాలో తెలుపుతుందన్నారు.నేడు ఎవరైనా రాజ్యాంగానికి లోబడే పరిపాలన సాగించాలన్నారు.ప్రజలకు రాజకీయ, ఆర్థిక, సాంఘిక న్యాయం జరగాలంటే రాజ్యాంగాన్ని సంపూర్ణంగా అమలు చేయాలన్నారు.

**స్నేహా టివి డైరెక్టర్ ఎస్.రామకృష్ణ మాట్లాడుతూ..**

బహుజనులకు సమన్యాయం జరగాలన్నదే అంబేద్కర్ ఆశయం అన్నారు, ఓటేసే టప్పుడు మాత్రమే సమన్యాయం కనిపిస్తుంది కానీ అన్ని విభాగాల్లో అది లోపించిందన్నారు.అంబేద్కర్ కోరుకున్న సమానత్వం

## రాజ్యాంగం పట్ల పౌరులు అవగాహన కలిగి ఉండాలి:పొన్నూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎం సత్య కుమారి



పొన్నూరు నవంబర్26 (ప్రజా పాలన ప్రతినిధి) :భారత రాజ్యాంగం పట్ల అన్ని వర్గాల ప్రజలు అవగాహన పెంపొందించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని పొన్నూరు మండల న్యాయ సేవాధికార కమిటీ అధ్యక్షురాలు, పొన్నూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎం సత్య కుమారి పేర్కొన్నారు. భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా స్థానిక సివిల్ కోర్టు నందు శుక్రవారం జరిగిన అవగాహన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రతి ఏడాది నవంబర్ 26న రాజ్యాంగ దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా సత్య కుమారి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రాజ్యాంగంలో పొందుపరచిన హక్కులు బాధ్యతల పట్ల అవగాహన కలిగివుండటం ద్వారా చైతన్యవంతమైన సమాజ నిర్మాణానికి తోడ్పాటును అందించాలని కోరారు. ముఖ్యంగా ప్రాథమిక హక్కుల్లో సమానత్వం, స్వేచ్ఛ విద్య, జీవించే హక్కు లతోపాటు రాజ్యాంగంలోని 14వ అధికరణం నుండి 32 వ అధికరణం వరకూ పౌరులందరికీ ఎన్నో ప్రాథమిక హక్కులను కల్పించడం జరిగిందని ఆమె వివరించారు. పొన్నూరు అదనపు జూనియర్ సివిల్ జడ్జి డి శ్రీదేవి మాట్లాడుతూ రాజ్యాంగంలో పొందుపరచిన హక్కులను బాధ్యతలను ప్రతి ఒక్క పౌరుడు వాటిని తెలుసుకోవడం తన కర్తవ్యంగా భావించాలని ఆమె కోరారు. తద్వారా ప్రతి ఒక్క పౌరుడు ఆదర్శవంతమైన జీవితాన్ని గడపాలని ఆమె ఆకాంక్షించారు. ఈ సందర్భంగా రాజ్యాంగ పరిరక్షణ కొరకు కట్టుబడి ఉంటామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు కోర్టు సిబ్బంది, పి ఎల్ వీ లు తదితరులు పాల్గొన్నారు

## రామ్ చరణ్ ట్రోఫీ..2021.ఆవిష్కరణ

**రాష్ట్ర, అఖిలభారత చిరంజీవి యువత, ఈవెంట్ నిర్వాహకుడు ధనుంజయ**



విశాఖపట్నం, విశాఖపట్నం,(నవంబర్ 26, ప్రజాపాలన బ్యూరో ) అఖిలభారత చిరంజీవి యువత, రాష్ట్ర చిరంజీవి యువత సంయుక్త నిర్వహణలో రాష్ట్ర స్థాయి ప్రతిభ పోటీలకు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. డాబాగార్డెన్స్ వీజే ఎఫ్ ప్రెస్ క్లబ్ లో శుక్రవారం ఈ కార్యక్రమానికి సంబంధించి 'రామ్ చరణ్ ట్రోఫీ -2021' అతిథులు చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఫిలిం మేకర్ సత్యానంద్ పాల్గొని ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ ని ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ త్రిబుల్ ఆర్ చిత్రం మరో మెగా హిట్ కాబోతుందని, అన్ని వర్గాల ప్రజలను ఆకట్టుకుని రికార్డులు సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈవెంట్ నిర్వాహకుడు, సినీనటుడు ధనుంజయ మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో వివిధ రంగాల్లో ఔత్సాహికులు ప్రోత్సహించేందుకు క్లాసికల్ డాన్స్, వెస్ట్రన్ డాన్స్, పాటలు పోటీలు, సోలో యాక్టింగ్, షార్ట్ ఫిలిం మేకింగ్, బాడీ బిల్డింగ్, ఆరు విభాగాలలో పోటీలకు ఆహ్వానిస్తున్నామన్నారు. ఈనెల 26వ తేదీ వరకు ఆడిషన్స్ కు ఆహ్వానిస్తున్నామని, గెలుపొందిన విజేతలకు 19వ తేదీన ఉదయం 9 గంటలకు ప్రముఖ అతిథుల చేతుల మీదగా విశాఖ వుడా చిల్డ్రన్స్ ఎరీనా ఆడిటోరియంలో రామ్ చరణ్ ట్రోఫీతో పాటు క్యాష్ ప్రైస్ అందిస్తున్నామని చెప్పారు. జాతీయ జర్నలిస్టుల సంఘము కార్యదర్శి, వైజాగ్ జర్నలిస్టు ల ఫోరమ్ అధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబు ప్రత్యేక ఆహ్వానితులుగా పాల్గొని నిర్వాహకుల తో కలిసి ట్రోఫీని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీనుబాబు మాట్లాడుతూ మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ నటించిన ఆర్ ఆర్ చిత్రం జనవరి 7వ తేదీన ప్రపంచ వ్యాప్తంగా రిలీజ్ అవుతున్న సందర్భంగా ఈ కార్యక్రమం చేపట్టినట్లు వెల్లడించారు. నిర్వాహకులకు ఈ సందర్భంగా ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ సమావేశంలో క్లాసికల్ డాన్స్ అరుణ సాయికుమార్, వెస్ట్రన్ డాన్స్ ప్రతినిధి సుదర్శన్, పాటల పోటీలు నాగలక్ష్మి, సోలో యాక్టింగ్ భాస్కరాచారి, షార్ట్ ఫిలిం మేకింగ్ యాదవ్ కుమార్, బాడీ బిల్డింగ్ కిలాని గణేష్ లు జడ్జీలుగా వ్యవహరిస్తున్నట్లు తెలిపారు.

## రాష్ట్ర సమస్యలను పార్లమెంట్‌లో ప్రస్తావిస్తాం: విజయసాయిరెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

సీఎం జగన్ కోరారని పార్లమెంటులో ఈ అంశంపై మాట్లాడతామని తెలిపారు. బీసీ జనగణన అసెంబ్లీలో తీర్మానం చేశామని, దాన్ని కూడా కేంద్రంతో ప్రస్తావిస్తామని విజయసాయిరెడ్డి చెప్పారు. విశాఖ స్టీల్ ప్లాంట్ విషయంలో తమ పార్టీ స్పష్టమైన వైఖరితో ఉందని, దాన్ని లాభాల్లోకి తెచ్చేందుకు గట్టిగా కృషి చేస్తామని అన్నారు. జగనన్న కాలనీల్లో మౌలిక వసతుల కోసం రూ.30 వేల కోట్ల కోసం పోరాడతామని, ప్రత్యేక హోదా కోసం నిరంతరం పోరాడుతున్నాని చెప్పారు. ప్రత్యేక హోదా వచ్చే వరకు తమ పోరాటం ఆగదని ఎంపీ విజయసాయిరెడ్డి తెలిపారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలు కొనసాగిస్తాం: పలువురు వక్తలు

చిలకలూరిపేట:(ప్రజాపాలన ప్రతినిధి)డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమం స్థానిక అంబేద్కర్ భవన్లో ఎస్సీ, ఎస్టీ, బిసి ముస్లిం మైనార్టీ



సంఘాల నాయకులు, ప్రముఖ న్యాయవాదులు ఆయా సామాజిక వర్గానికి చెందిన పలువురు నాయకులు ఘనంగా నిర్వహించడం జరిగింది. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నాయకులు ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగమే లేకపోతే పరిపాలన వ్యవస్థలు అస్తవ్యస్తంగా ఉండేవి అని రాజ్యాంగం ఉన్నందున ఆయా వ్యవస్థలు సక్రమంగా పనిచేస్తున్నాయని నాయకులు పేర్కొన్నారు. అంబేద్కర్ ఆశయాలు కొనసాగించే విధంగా ముందుకు వెళ్తామని నాయకులు ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున నాయకులు పాల్గొన్నారు.

## వేద పాఠశాలలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమం



చిలకలూరిపేట: (ప్రజాపాలన ప్రతినిధి)భారతరాజ్యాంగ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను చిలకలూరిపేట లోని వేద పాఠశాలలో ఘనంగా నిర్వహించారు.భారత రాజ్యాంగం యొక్క గొప్పతనాన్ని, ప్రాముఖ్యతను తెలియచేస్తూ విద్యార్థుల చేత గొప్ప ర్యాలీ నిర్వహించారు. ఆ ర్యాలీలో వేద పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు రత్నమాల మాట్లాడుతూ ప్రతి పౌరుడు రాజ్యాంగాన్ని గౌరవించాలని, ప్రతి పౌరుడు తమ హక్కులను బాధ్యతలను గుర్తెరిగి ప్రవర్తించాలని సూచించారు.ఈ కార్యక్రమములో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు, ఉప ప్రధాన ఉపాధ్యాయులు , అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.ఇంతమంచి గొప్ప కార్యక్రమం నిర్వహించిన ఉపాధ్యాయ సిబ్బందిని పాఠశాల డైరెక్టర్లు పెర్సీ స్వరూప, శ్రీ గిరి అకాడమిక్ డైరెక్టర్ డా.సత్య దీప్తి గారు అభినందించారు.

## రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్ జీవితం తరతరాలకు ఆదర్శం



విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి : రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగ స్ఫూర్తితో అన్ని వర్గాలకు న్యాయం చేసేలా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో పాలన సాగిస్తున్నారని ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం అసెంబ్లీ కమిటీ హాల్లో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. దేశ పౌరులందరికీ స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వాలను అందిస్తూ రూపొందించబడిన మన భారత రాజ్యాంగం 1949, నవంబర్ 26 న ఆమోదించబడిన సందర్భంగా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. అంబేద్కర్ కృషి కారణంగానే భారతదేశం పెద్ద ప్రజాస్వామ్య దేశంగా నిలిచిందని పేర్కొన్నారు. ప్రజలకు సంక్రమించిన అనేక హక్కులు రాజ్యాంగ ఫలితమే అని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడుకునేందుకు ఆ మహనీయుడు అందించిన రాజ్యాంగాన్ని ప్రతిఒక్కరూ అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పాలించే నాయకుడు సమర్థుడైతే.. రాజ్యాంగం అమలు కూడా సమర్థవంతంగా, రాష్ట్రం శక్తివంతంగా తయారవుతుందని మల్లాది విష్ణు అన్నారు. గత చంద్రబాబు ప్రభుత్వం రాజ్యాంగానికి తూట్లు పొడుస్తూ.. వ్యవస్థలను ఏవిధంగా నాశనం చేసిందో ప్రజలందరూ చూశారన్నారు. కనీస ప్రాథమిక హక్కులను గత ప్రభుత్వం కాలరాసిందని గుర్తుచేశారు. కానీ సీఎం జగన్మోహన్ రెడ్డి గారు రాజ్యాంగ స్ఫూర్తిని నిలబెడుతూ పాలన సాగిస్తున్నారని మల్లాది విష్ణు చెప్పుకొచ్చారు. ప్రజల యొక్క అన్ని హక్కులను రాజ్యాంగపరంగా కాపాడుతున్నారన్నారు. అంబేద్కర్ స్ఫూర్తితో సమ సమాజ స్థాపన కోసం, అణగారిన వర్గాల అభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తున్నారన్నారు. రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తున్నారన్నారు. పాలనలో ప్రజలను భాగస్వామ్యం చేస్తూ జవాబుదారీతనంతో వ్యవహరిస్తున్నారన్నారు. అన్ని వ్యవస్థలను సమన్వయం చేసుకుంటూ చిత్తశుద్ధితో బాధ్యతలు నెరవేరుస్తున్నారని చెప్పారు. రాజ్యాంగ ఫలాలు అన్ని వర్గాలకు అందించడతో పాటు.. విద్య, వైద్యం, గృహ నిర్మాణం వంటి అనేక సంక్షేమ పథకాలతో ముందుకు వెళుతున్నారన్నారు. రాష్ట్రంలో పేదరిక నిర్మూలన సీఎం జగన్మోహన్ రెడ్డి పాలనతోనే సాధ్యమైందని మల్లాది విష్ణు అన్నారు.

## తేతలి గ్రామస్థుల సమక్షంలో రాజ్యాంగం దినోత్సవం



తణుకు,ప్రజాపాలన ప్రతినిధి నవంబర్ 26: రాజ్యాంగం దినోత్సవం పురస్కరించుకొని తేతలి గ్రామస్థులు గ్రామంలో డా.బీ.ఆర్. అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అరిచారు. అనంతరం మాట్లాడుతూ వాయిస్ ఆఫ్ దళిత్ వ్యవస్థాపకులు అరిగెల రాజేష్ మాట్లాడుతూ అంబేద్కర్ గారు భారత రాజ్యాంగాన్ని నిర్మించారని, ఆయన పీడిత కులాల అత్యున్నతికి పాటుపడిన వ్యక్తి అని ఆయన సేవల మరవలేనిది కొనియాడారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యూత్ మరియు వాయిస్ ఆఫ్ దళిత్ సభ్యులు మద్దిల ఏసు,గెడం చంద్రశేఖర్ కిరణ్ ఆనంద్ సభ్యులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు నూజివీడు బిజెపి విరాళాల సేకరణ

నూజివీడు ప్రజాపాలన ప్రతినిధి నవంబర్ 26 ప్రకృతి వైపరీత్యాల వలన తీవ్రంగా నష్టపోయిన రాయలసీమ వరద బాధితుల సహాయార్థం నూజివీడు మండల బిజెపి అధ్యక్షులు గోగినేని శ్రీనివాస కుమార అప్పారావు ఆధ్వర్యంలో పార్టీ నాయకులు ప్రజలనుంచి విరాళాలు సేకరించారు. శుక్రవారం నూజివీడు మండలం గొల్లపల్లి , మీర్జాపురం గ్రామాలలో చేపట్టిన విరాళాలు సేకరించారు . ఇలా రోజు కొన్ని గ్రామాలు తిరిగి విరాళాలు సేకరిస్తామని , రాయలసీమ లోని నాలుగు జిల్లాలు వరదల వలన పూర్తిగా దెబ్బతిన్నాయని , నిలువ నీడలేక , తాగటానికి సైతం నీళ్లు లేక ఆకలితో అలమటిస్తున్న బాధితులను ఆదుకోవటం మానవతా ధర్మమని ఈ సందర్భంగా ఎం.రాజశేఖర్ , గోగినేని అప్పారావులు అన్నారు. ప్రజలు ఈ మహాత్కార్యంలో భాగస్వామ్యులు కావాలని వారు కోరారు. యుద్ధ ప్రాదిపదికన పునరావాస చర్యలు చేపట్టి జన జీవనం యధాస్థితికి చేరుకునే విధంగా ప్రభుత్వ యంత్రాంగం కృషి చేయాలనీ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఏలూరు పార్లమెంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లిపూడి రాజశేఖర్ , మండల పార్టీ మాజీ అధ్యక్షుడు నక్కా శ్రీనివాసరావు , జిల్లా కార్యవర్గ సభ్యుడు సుంకొల్లు వేణు , మైనార్టీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు షేక్ అలీషా , యువమోర్చ జిల్లా కార్యదర్శి దద్దనాల రవికిషోర్ , బిజెపి కుటుంబ సభ్యులు , గ్రామ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# పోరాటాల ద్వారానే మార్పు సాధ్యమని ఢిల్లీలో రైతులు నిరూపించారు



చిలకలూరిపేట:( ప్రజాపాలన ప్రతినిధి )పోరాటాల ద్వారానే మార్పు సాధ్యమని ఢిల్లీలోని రైతులు నిరూపించారని, రాజాకీయాలలో మార్పుకు కేవలం ఎన్నికలు, గెలుపు మాత్రమే కాదని, మరొక మార్గం వుందని డిల్లీ రైతులు మార్గ నిర్దేషణ చేసారని పలువురు రైతు సంఘ , వివిధ పార్టీలకు చెందిన నాయకులు వివరించారు. ఢిల్లీలో రైతుల ఆందోళన మొదలు పెట్టి ఏడాది పూర్తైన సందర్భంగా పట్టణంలోని సీపీఐ కార్యాలయం ఎదుట శుక్రవారం ఆంధ్రప్రదేశ్ రైతు సంఘాల సమన్వయ సమితి ఆధ్వర్యంలో సామూహిక సత్యాగ్రహదీక్షను నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ పోరాడితే ఏదైనా సాధ్యమని ఢిల్లీలో రైతులు నిరూపించారని స్పష్టం చేసారు . ప్రజలు పోరాడితే తప్ప సమస్యలు పరిష్కారం కావని డిల్లి పోరాటం నుండి ప్రజలు నేర్చుకోవాలని సూచించారు. మూడు వ్యవసాయ చట్టాల రద్దు ఆహ్వానించ దగిన పరిణామమని, ఇది రైతు ఉద్యమ విజయమని, రైతులు సంవత్సర కాలం పాటు గడ్డ కట్టే చలికి భయపడకుండా, మండే ఎండలను తట్టుకొని సంఘటితంగా పోరాడి విజయం సాధించారని పేర్కొన్నారు. రైతు ఉద్యమం ప్రజా ఉద్యమాలను పునర్నిర్వచించిందని, భవిష్యత్ ఉద్యమాలకు స్ఫూర్తినిచ్చిందని తెలిపారు. బీజేపీ ఆధిపత్యానికి గండి పడుతోందని ప్రధాని నరేంద్ర మోదీ గ్రహించే వ్యవసాయ చట్టాల పట్ల వెనక్కి తగ్గారని , ఎంఎస్‌పి హామీ చట్టం, విత్తన బిల్లు, పాలసీ వంటి అనేక సమస్యలు ఇంకా పరిష్కారం కానందున ఆందోళన ఆగదని తెలిపారు. కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాలని, విద్యుత్ సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలని నాయకులు డిమాండ్ చేశారు. సాగు చట్టాలను ప్రభుత్వం తప్పుడు పద్ధతుల్లో ఆమోదింపజేసుకున్నారని, ప్రధాని రైతుల కోసం కాకుండా కార్పొరేట్ల కోసం పనిచేస్తున్నారని ఆరోపించారు. స్వేచ్ఛా మార్కెట్ కోసం ఎఎంసి రద్దు, కాంట్రాక్టు సేద్యం, నిత్యావసరాల నిల్వలపై పరిమితుల ఎత్తివేతకు ఉద్దేశించిన చట్టాలు కార్పొరేట్ల విచ్చలవిడి దోపిడీకి ఊతం ఇచ్చేవని తెలిపారు. రాజ్యాంగం ప్రకారం సమాఖ్య వ్యవస్థలో వ్యవసాయం రాష్ట్రాల పరిధి లోని అంశమైనా . రాష్ట్రాలను పట్టించుకోకుండా, రైతులతో సంప్రదించకుండా ఏకపక్షంగా చట్టాలు చేశారని ఆరోపించారు. . ఈ వాస్తవాలను మోడీ తన ప్రకటనలో ప్రస్తావించకుండా దాచారని, వినాశకర చట్టాలు తెచ్చినందుకు ప్రధాని రైతులకు క్షమాపణ చెప్పలేదన్నారు. .తమ ఉద్యమం తమ కోసమే కాదని, ప్రజలందరి కోసమని రైతులు నినదించారని గుర్తు చేశారు. . కార్మిక కర్షక ఐక్యత తో అద్భుత విజయం సాదించారని తెలిపారు. కార్పొరేట్లకు, వాటి అనుకూల ప్రభుత్వాలకు రైతు ఉద్యమం సింహస్వప్నంగా నిలిచిందని, భవిష్యత్తు పోరాటాలకు ఈ ఉద్యమం ఉతమిస్తుందని వివరించారు. . సుదీర్ఘ పోరాటంలో 750 మంది అమరులయ్యారని, ఆయా కుటుంబాలను కేంద్ర ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ, రైతు రక్షణకు మరింత ఉధృతంగా సంఘటిత ఉద్యమం కొనసాగాలని, ఇందుకు అన్ని పార్టీలు, రైతు సంఘాల నాయకులు, కార్మికులు, అన్ని వర్గాల ప్రజలు మద్దతు పలకాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘాల సమన్వయ సమితి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కొల్లా రాజమోహనరావు, సీపీఐ ఏరియా ఇన్‌చార్జి కార్యదర్శి నాగబైరు రామ సుబ్బాయమ్మ, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఎం రాధాకృష్ణ, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి సుభాని, సీపీఎం పశ్చిమ జిల్లా కార్యదర్శి వై రాధాకృష్ణ, టీడీపీ రాష్ట్ర కార్య నిర్వహక కార్యదర్శి షేక్ కరిముల్లా, నవతరం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రావు సుబ్రమణ్యం, ఏపీ మహిళా సమాఖ్య ఏరియా కార్యదర్శి చెరుకుపల్లి నిర్మల, రైతు సంఘ నాయకులు తాళ్లూరి బాబురావు, ఏఐటీయూసీ ఏరియా అధ్యక్ష, కార్యదర్శులు పేలూరి రామారావు, దాసరి వరహాలు, రీవైడింగ్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి బాజి, నాయకులు చౌటుపల్లి నాగేశ్వరరావు, సృజన్, నరసింహభారతి, చినబాబు, సీపీఎం డివిజన్ కార్యదర్శి పేరుబోయిన వెంకటేశ్వర్లు, నాయకులు బొల్లు శంకరరావు, సాతులూరి బాబు, తియ్యగూర వెంకటేశ్వరరెడ్డి, టీడీపీ నరసరరావుపేట పార్లమెంట్ రైతు సంఘం కార్యదర్శి అంబటి సోంబాబు, రాష్ట్ర తెలుగు మహిళ కార్యదర్శి షేక్ జరీనా సుల్తానా, అమరా రమాదేవి, జాకీర్, కాంగ్రెస్ సేవాదళ్ జిల్లా అధ్యక్షులు జాష్టి నాగాంజనేయులు, మండల అధ్యక్షుడు మద్దాలి శ్రీనివాసరావు, మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ నస్రుద్దీన్, ఎన్ఎన్ యూా నాయకులు షేక్ బాష తదితరులు పాల్గొన్నారు

## రాజ్యాంగమే భారతదేశానికి రక్షణ , భద్రత-.డాక్టర్ ఉప్పులేటి దేవిప్రసాద్..



పెనమలూరు, ప్రజాపాలన ప్రతినిధి : ఈరోజు పెనమలూరు అంబేద్కర్ నగర్లో ఏ బి ఎస్ పార్టీ మరియు బహుజన ప్రజా సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో 72వ రాజ్యాంగపీఠిక ఆమోద దినోత్సవ సభను ఘనంగా నిర్వహించారు. ఈ సభకు ఏ బి ఎస్ అధ్యక్షులు పంతగాని రమేష్ అధ్యక్షత వహించినారు. మొదటగా జగ్గయ్యపేట నుంచి విచ్చేసిన బౌద్ధ ఉపాసకులు మరియు ఏ జి పి హైకోర్టు అమరావతి బుద్ధ వందనం తో ప్రారంభించి అంబేద్కర్ చిత్రపటానికి బుద్ధుని చిత్రపటానికి పూలమాలలతో అలంకరించి నివాళులు అర్పించడం జరిగింది. ముఖ్య అతిథిగా డాక్టర్ ఉప్పులేటి దేవిప్రసాద్ ఐ ఆర్ ఎస్ పాల్గొని ప్రసంగిస్తూ బాబా సాహెబ్ అంబేద్కర్ భారత దేశ ఔన్నత్యాన్ని భారత రాజ్యాంగంలో పొందుపరిచి కులమత భాషా ప్రాంత వివక్ష లేకుండా సమానత్వం స్వేచ్ఛ సౌభ్రాతృత్వం సామాజిక న్యాయం కేంద్రంగా రాజ్యాంగం రచించి ఈరోజు భారత దేశానికి రాజ్యాంగమే రక్షణ భద్రత గా అని ఎస్సీ ఎస్టీ బిసి మైనారిటీ లకు ప్రత్యేక హక్కులు కల్పించడం ద్వారా ప్రపంచంలో అత్యున్నత రాజ్యాంగము గా కొనియాడబడుతోంది. కాబట్టి రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరూ అధ్యయనం చేసి అభివృద్ధి చెందాలని పిలుపునిచ్చారు. మరో అతిథి సీనియర్ దళిత నాయకులు సీఎం శ్రీరాములు పాల్గొని ప్రసంగిస్తూ కోట్ల మంది బడుగుల బ్రతుకులకు వెలుగు నిచ్చిన ఘనత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగందే అని కొనియాడారు. మరో విశిష్ట అతిథి మాల మహాసభ అధ్యక్షులు మల్లెల వెంకట్రావు మాట్లాడుతూ భారత రాజ్యాంగం అమలు చేయడంలో పాలకపక్షాలు విఫలమయ్యాయని ప్రతి పౌరుడు కట్టే పన్నుల ద్వారా వచ్చే ఆదాయాన్ని కొంతమంది అవినీతి రాజకీయ నాయకులు అక్రమార్కులు జేబులు నింపుకుంటున్నారు అని దేశంలో అత్యధిక సంపదను సృష్టించే కార్మికులకు ప్రభుత్వ వ్యతిరేక విధానాలకు ప్రభుత్వాలు పాల్పడుతున్నాయని అందరికీ సమన్యాయం అందించడమే రాజ్యాంగ ప్రధాన కర్తవ్యమని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మర్రె సోహన్ లాల్, డాక్టర్ చంటి, వీరా బత్తిన బాలస్వామి, నూక తోటి బాపూరావు దళిత మహాసభ కార్యదర్శి, డాక్టర్ అభిద్నెగో,బుల్లెట్లు రమేశ , ఏఐసీసీ జాతీయ కార్యదర్శి దేవరకొండ సాంబశివరావు జాతీయ ఆదివాసీల జిల్లా అధ్యక్షుడు,పి ఆశీర్వాదం ,చిన్నబ్బాయి, పి కిరణ్, కే శ్యామ్ , డి దయా రత్నం,పి దేవ కాంతారావు, దార్ల సురేష్,ఎమ్ అన్వేష్ తదితరులు పాల్గొన్నారు..

## కనపర్రు పంచాయతీలోని మల్లాయ పాలెం గ్రామంలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం



చిలకలూరిపేట:(ప్రజాపాలన ప్రతినిధి) నాదెండ్ల మండలం కనపర్రు పంచాయతీలో మల్లాయ పాలెం గ్రామంలో రాజ్యాంగ దినోత్సవం జరుపుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో కన్వీనర్ జె సోమరాజు మాట్లాడుతూ ప్రపంచములో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం మనది దేశాన్ని ఒకే తాటిపై నడిపించే రాజ్యాంగం మనది రాజ్యాంగాన్ని ఆమోదించి 72 ఏళ్ళు పూర్తయిన సందర్భంగాఇంత గొప్ప రాజ్యాంగాన్ని రాసిన ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి జోహార్లు అర్పిస్తూ ఆయనకి నమస్కారాలు చేస్తూ... దేశ నాయకులకు, రాష్ట్ర నాయకులకు, జిల్లా నాయకులకు, మండల నాయకులకు,పంచాయితీ నాయకులకు, గ్రామ నాయకులకు, పేరుపేరునా ప్రతి ఒక్కరికి రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.గ్రామములో పాఠశాల విద్యార్థులతో జరుపుకోవడం చిన్నారుల అంతా జై భీమ్.. జై భీమ్ అంటూ నినాదాలు చేసినారు. వారికి స్వీట్లు పంచి పెట్టడం చాలా ఆనందంగా ఉందని సోమరాజు పేర్కొన్నారు.

## వరద బాధితులకు సహాయం కోరుతూ ,ఇంటింటికి ఖలీఫాతుల్లా భాషా



ఒంగోలు : ప్రతి ఒక్కరం సహాయం చేద్దాం., ప్రతి ఒక్కరిని ఆదుకుందాం.., వరద బాధితులకు అండగా నిలుద్దామని, బిజెపి మైనారిటీ మోర్చా ఫార్మర్ అధ్యక్షులు షేక్ ఖలీఫాతుల్లా భాషా అన్నారు. రాయలసీమ, నెల్లూరు ప్రాంతంలో ఇటీవల కురిసిన కుండపోత వర్షాలకు సర్వం కోల్పోయి, దిక్కుతోచని స్థితిలో ఉన్న ప్రజలకు అండగా ఉండాలని, వారికి సహాయం చేసి ఆదుకోవాలని, సంకల్పించిన బిజెపి ఆంధ్రప్రదేశ్ లో నిధుల సేకరణ చెయ్యాలని, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు ఇచ్చిన పిలుపు మేరకు, ఒంగోలు నగరంలో బీజేపీ పార్టీ తరుపున సహాయ, సహకారం కోరుతూ, ప్రజల వద్దకు వెళ్ళి బాధిత కుటుంబాల కోసం సహాయ నిధి సేకరణ కార్యక్రమం చేపట్టారు.సర్వం కోల్పోయి, దిక్కుతోచని స్థితిలో ఉన్న, వరద బాధితులకు సహాయం చేసేందుకు, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఇచ్చిన పిలుపు మేరకు, ఒంగోలులో బిజెపి మైనారిటీ మోర్చా మాజీ అధ్యక్షులు షేక్ ఖలీఫాతుల్లా భాషా, నిధులు సేకరించేందుకు, బిజెపి నాయకులతో కలిసి ఇంటింటికి పర్యటించారు. రాయలసీమ నెల్లూరు ప్రాంతం వరద బాధితులను ఆదుకునేందుకు, తమవంతు సహాయం చేయాలని, ప్రతి ఒక్కరికి విజ్ఞప్తి చేసి నిధులు సేకరించారు. సేకరించిన నిధుల మొత్తాన్ని పార్టీ ద్వారా, వరద బాధితులకు అందజేస్తామని ఈ సందర్భంగా ఖలిఫాతుల్లా భాషా స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మైనారిటీ మోర్చా ఫార్మేర్ అధ్యక్షుడు షేక్. ఖలీఫాతుల్లాబాషా,బీజేపీ డాక్టర్ సెల్ రాష్ట్ర కో కన్వీనర్ డాక్టర్. కొమ్మి నరసింగరావు, బీజేపీ నాయకుడు పివి.శివారెడ్డి,బీజేపీ ఒంగోలు నగర ఐదవ మండల అధ్యక్షుడు కంభంపాటి అంజనేయులు, బీజేపీ జిల్లా కార్యదర్శి రాయపాటిఅజయ్, కేశినేని రమేష్ , షేక్. అహీత్ తదితరులు పాల్గొన్నారు.

## జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో విద్యార్థులకు బహుమతులు పంపిణీ



చిలకలూరిపేట:(ప్రజాపాలన ప్రతినిధి )జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో శుక్రవారం చిలకలూరిపేట మండలం బొప్పుడి జిల్లాపరిషత్ఉన్నత పాఠశాల లో రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులకు క్విజ్, వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు బొప్పుడి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ భారత రాజ్యాంగం గొప్పతనం వివరించారు. అలాగే పిల్లలచే రాజ్యాంగ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జెవివి డివిజన్ అధ్యక్షులు దార్ల బుజ్జిబాబు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి వెంకటేశ్వర్లు ఉపాధ్యాయులు కోటేశ్వరరావు, సుబ్బారావు, నాగమల్లేశ్వరరావు, శ్రీనివాస రావు, గణేష్ బాబు, హేమలత, నాగమణి పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీగా ధ్రువీకరణ పత్రం అందుకున్న మొండి తోక అరుణ్ కుమార్



విజయవాడ నవంబర్ 26 ప్రజా పాలన ప్రతినిధి స్థానిక సంస్థల కోటాలో ఎమ్మెల్సీగా ఏకగ్రీవంగా మొండి తోక అరుణ్ కుమార్ నియామకం పూర్తి అయినట్టుగావిజయవాడలోని కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఎన్నికల అధికారి %ఽ% జాయింట్ కలెక్టర్ మాధవి లత గ చేతుల మీదగా ధ్రువీకరణ పత్రాన్ని మొండితోక అరు ణ్ కుమార్ అందుకున్నారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తనకు ఎమ్మెల్సీగా అవకాశం కల్పించి న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత%ఽ% ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తె లిపారు ,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తోనే సామాజిక న్యాయం సాధ్యమన్నారు ,అనంతరం ఆయనకి ఎ మ్మెల్యేలు, మంత్రులు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం పుష్ప శ్రీవాణి ,రవాణా శాఖ మాత్యులు పేర్ని నాని ,పౌరసరఫరాల శాఖ మం త్రి కొడాలి నాని, నందిగామ శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు ,ఎమ్మెల్యేలు కైలే అనిల్ కుమార్ ,వల్లభనేని వంశీ మోహన్ ,ఎమ్మెల్సీ తలశిల రఘురాం ,లేళ్ల అప్పిరెడ్డి తదితరులు పాల్గొ న్నారు.

## మున్సిపల్ ప్రాథమిక పాఠశాల లోభారతరాజ్యాంగ దినోత్సవం నిర్వహణ



చిలకలూరిపేట:(ప్రజాపాలన ప్రతినిధి)పట్టణములో ని డాక్టర్ మర్రిచెన్నారెడ్డి మున్సిపల్ ప్రాథమికపాఠశాలయందు ప్రపంచమేధావి డా''బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాన్ని ఆవిష్కరించి ముసాయిదా లోని అంశాలను విద్యార్థులచే చెప్పించడం జరిగింది.సర్వజన సమానత్వమే ధ్యేయంగా భారతరాజ్యాంగం రూపొందించడంజరిగిందన్నారు.నవంబర్ 26న ఆమోదించినందున 2015నుండి రాజ్యాంగ ఆమోదదినోత్సవంగా జరుపుతున్నామన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ ని స్ఫూర్తిగాతీసుకొని శ్రద్ధగాచదువుకొని భావిభారతపౌరులుగా తీర్చిదిద్దబడాలన్నారు.మహనీయులత్యాగాలను స్మరించుకోవాలన్నారు.ప్రాథమికపాఠశాలలసూపర్ వైజర్ పోటు.శ్రీనివాసరావు,ప్రధానోపాధ్యాయుడు వి.శివరామకృష్ణ, విద్యార్థిని తల్లి,దండ్రుల కమిటీ చైర్మన్ గోగుల.నాగరాజు.ఉపాధ్యాయులు కె.సుధ,ఏ.నీలిమ,టి.కుమారి.పాల్గొని రాజ్యాంగ పీఠికలోని అంశాలను విద్యార్థులకు వివరించారు.

## అంకినీడు పై చర్యలు తీసుకోవాలి



పొన్నూరు, నవంబర్26 (ప్రజా పలన (ప్రతినిధి) వైకాపా నాయకుడు అంకినీడు పై చర్యలు తీసుకోవాలని ఆంధ్ర ప్రదేశ్ దళిత మహా సభా జిల్లా కన్వీనర్ అక్కిదాసు జాషువా అన్నారు.శుక్రవారం ఆయన పొన్నూరు ఐలాండ్ సెంటర్ లో నిరసన వ్యక్తం చేశారు.తన వద్ద పని చేస్తున్న వ్యక్తి పది లక్షలు తీసుకొని వెళ్ళాడని పోలీసులు కేసు పెట్టలేదని ప్రెస్ మీట్ లో నన్నపనేని చౌదరి చెప్ప డాన్ని ఆయన ఖండించారు. డబ్బు తీసుకోకపోయినా ఆ వ్యక్తిని కొట్టా డన్నారు. పోలీసులు కేసు పెడితే తప్పా అని ప్రశ్నించారు.చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

## నాటుసారా తయారీదారులపై ఉక్కుపాదం మోపిన పోలీసులు



నూజివీడు ప్రజాపాలన ప్రతినిధి . నవంబర్ 26 :కృష్ణాజిల్లా ముసునూరు మండల పరిధిలో తయారీదారులు పై ముసునూరు ఎస్సై రాజారెడ్డి మెరుపు దాడులు చేశారు .మండల పరిధిలోని గొల్లపూడి లో రాబడిన సమాచారం మేరకు నాటు సారా తయారీ ప్రదేశానికి వెళ్లి పంపిణీకి సిద్ధంగా ఉన్న పది లీటర్ల సారాయి స్వాధీనం చేసుకుని తయారీకి సిద్ధంగా ఉంచిన రెండు వేల లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేసి తయారీదారుల పై ఎస్సై రాజారెడ్డి కేసు నమోదు చేశారు . నాటు సారా ఎవరైనా తయారు చేసిన , అమ్మినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు .


PAY BACK TO SOCIETY SNEHA CLUB

స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

SNEHA MACS

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob

Dr. N. Venkateswarlu Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046, 7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111
Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com

# ప్రజాపాలన

సంపాదకీయం

శనివారం 27, నవంబరు 2021


## 'దురదృష్టం' అని తేల్చడానికా చర్చలు!

ఈపార్లమెంట్ల మీదా, అసెంబ్లీల మీదా, నాకు నమ్మకం లేదు. ఎందుకంటే, ఈ సభలు, 'దోపిడీ వర్గ' రాజకీయ ప్రయోజనాలతో, ఆ వర్గానికే అనుకూలమైన చట్టాలు చేసే చట్టసభలే. ఇన్నాళ్ళూ, వీటికి "బాతాఖానీ క్లబ్బులు (టాకింగ్ షాప్స్)" అని విమర్శ వుండేది. ఇప్పుడు "బూతుల పంచాంగ" శ్రవణ క్లబ్బులుగా మారినట్టు ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్న దాన్ని చూస్తే అనిపిస్తుంది. ఆంధ్రప్రదేశ్‌లో భక్తులు, తమ అసెంబ్లీని, 'దేవాలయం'తో పోల్చుకుంటున్నారు. రెంటికీ సవ్యమైన పోలికే ఇది. దేవాలయం, ఏ మహిమల్నీ చూపలేని అబద్ధపు స్తావరం! అలాగే, ఆంధ్ర అసెంబ్లీ, ఎన్నడూ ఏ శుద్ధ విలువనీ పరిగణించలేని అబద్ధపు శాసనసభ! ఈ రకంగా, ఈ రెండు సంస్థలకూ పోలిక, అక్షరాలా తగిన సవ్యమైన పోలికే అవదూ?ఆంధ్ర రాష్ట్రపు స్త్రీకి, భారత దేశపు స్త్రీకి, ఇంత అవమానమా! –అన్న ఆందోళనలు, పత్రికల్లోనూ, టీవీల్లోనూ కనిపించాయి. 'ఆంధ్ర రాష్ట్ర స్త్రీకి! భారతదేశ స్త్రీకి!' మరో రాష్ట్ర స్త్రీకి అయితే? మరో దేశ స్త్రీకి అయితే? ఆమెకి అదే అవమానం జరిగి వుంటే, ఆందోళన కలగదా? కలగనక్కర లేదా? అదే కాకపోతే, ఈ చర్చల్లో మేధావులు, 'భారత స్త్రీకి', 'భారత స్త్రీకి' అనగలరా? కొందరు చర్చకుల మాటల్లో, భారతదేశపు గొప్ప అయినా నిలబడ లేదు. ఆ స్త్రీ వ్యక్తిత్వం గానీ, స్వచ్ఛత గానీ, ఆమె తండ్రి పేరు మీదా, భర్త కీర్తి మీదా, మాత్రమే ఆధారపడి వున్నాయి! 'ఆ గొప్ప పేరు గల తండ్రి గారి కుమార్తెకి, ఈ అవమానమా? ఆ గొప్ప భర్త గారి భార్యకి, ఈ అవమానమా?' ఇవీ ప్రశ్నలు! ఈ స్త్రీకి వున్న తండ్రి పేరూ, ఈ స్త్రీకి వున్న భర్త కీర్తీ, ఇతర స్త్రీల తండ్రులకూ, భర్తలకూ వుంటాయా? తల్లుల కైతే, తల్లుల పేర్లకి చోటే వుండదనుకోండీ! ఇతర స్త్రీలకి జరిగే అవమానాలకు వ్యతిరేకంగా, ఆ స్త్రీల కోసం, ప్రసిద్ధులు కాని వారి తండ్రుల్నీ, భర్తల్నీ తీసుకురావడం సాధ్యమా? ఒక వేళ, ఒక భారత స్త్రీ తండ్రీ, భర్తా, దారి తప్పిన వాళ్ళు – అని ఎవరో అనుకుంటే, ఇక ఆ మొగవాళ్ళని బట్టి, వాళ్ళ స్త్రీ కూడా దారి తప్పినదే అయి వుంటుందని తీర్మానిస్తారా? అలా కాకపోతే, ఆ మొగవాళ్ళ పేర్లెందుకు? దేవాలయం వంటిది – అని అసెంబ్లీని నమ్ముతూ, ఆ 'పవిత్ర అసెంబ్లీ'లోనే నిలబడి కారుకూతలు కూసేవాళ్ళని, ఈ చర్చల మేధావులు, 'ఆ ఫలానా గారూ, ఈ ఫలానా గారూ' అంటూ, 'గారు, గారు' గౌరవాల్నీ, మర్యాదల్నీ, వదలకుండానే ఆగ్రహాలు చూపారు! అది, మర్యాద కదా – అంటారేమో! 'దేవాలయ అసెంబ్లీ' లోనే, ఎదటి పక్షం వాళ్ళని, 'ఆ వెధవ – ఈ వెధవ', 'ఆ సన్నాసీ –ఈ సన్నాసీ' అని వాచాలత్వంతో ఏ మర్యాదా పాటించని వారికి, బైటి చర్చల్లో కూడా, మర్యాదలూ, గౌరవాలూ, చూపించ వలిసిందేనా? ఆ మాత్రపు తెగింపు లేకుండా ఆగ్రహాల్ని ప్రకటించితే, అవి ఆగ్రహాలు అవుతాయా? 'గార్లు' లేకుండా పేర్లని ఉదహరిస్తే, అది నేరమా, దోషమా? ఆ మాత్రం ఆగ్రహమే లేకపోతే, ఎందుకా చర్చలు? ఎదుటి స్త్రీ గర్భాన్ని ప్రశ్నించే దురహంకారులను, వారి తల్లుల, భార్యల గర్భాల్ని ప్రశ్నిస్తారా – అని చర్చల మేధావుల్లో ఒక్కరిద్దరైనా ప్రశ్నించి, చర్చల గౌరవాల్ని కాపాడారనుకోవచ్చు. 'దేవాలయ అసెంబ్లీ'లో అసలు వ్యక్తులు కనపడకుండా, వాళ్ళ కంఠాల్ని రికార్డు చేసిన వాగుళ్ళు వినపడుతోంటే, ఆ ప్లాను చేయించిన అసలైన అధినేత అసెంబ్లీ కుర్చీలోనే వుండి ముసిముసి నవ్వులు నవ్వడాన్ని స్పష్టంగా చూసినట్టు అందరూ అన్నారు. ఆ అన్నవారు కూడా, ఇదంతా ఆ అధినేతకి తెలిసే జరిగిందా, తెలియకుండా జరిగిందా? అప్పుడైనా ఆ అధినేత, ఆ కంఠాల వాళ్ళని మందలిస్తాడా? ఇవతలి వారిని క్షమాపణ అడుగుతాడా? ఆయన సిగ్గుపడడా? అని కొన్ని కొన్ని వింత, విచిత్ర సందేహాలేమిటి? ఆ అధినేత అక్కడే వున్నాడు, వింటున్నాడు, నవ్వుతున్నాడు. ఆ మనిషే ఆ ప్లానుని ఏర్పాటు చేయించాడని ఏ మాత్రమూ పట్టని, గ్రహించని మేధావులు కూడా చర్చల్లో వున్నారు! దానికి, ఒక ఛానల్‌లో చర్చ నిర్వాహకుడు, చాలా సందర్భాల్లో, హెచ్చరిస్తూనే వున్నారు. ఏమని? సిగ్గుపడ వలిసింది అతడు కాదేబీ చూసేవాళ్ళూ, వినేవాళ్ళూ, తమ సిగ్గులేని తనాలకే సిగ్గుపడాలి. అసలు, ఆ ప్లాను చేయించిన అధినేత మీద, 'అతడికి తెలుసా ఇది?' అనే సందేహాలు ఎందుకు వస్తున్నాయి? అని ఆయన, మేధావులకు చెప్పడానికి చాలా ప్రయత్నించారు. ఇవతలి మహిళని అవమానాల్లోకి తెచ్చిన ఆ అధిపతి, పురుషాహంకారి – అని గ్రహించవచ్చు. అయినా, అతడి పాదాల కింద వున్న మహిళలు కూడా, తమ కంఠాల్ని ప్రయోగించిన మహిళలు కూడా ఆ ప్లానులో వున్నారని తెలుస్తూనే వుంది. ఈ సంఘటనలో, 'పురుషులు, పురుషులు' అనే పునరుక్తులే గానీ, ఆ నీచ ప్లానులో భాగం అయిన మహిళల పాత్రనే చూడలేదు, ఇటువేపు మేధావులు! ఛానల్ వారు, మహిళల్నీ, పురుషుల్నీ కూడా చర్చల్లో కూర్చోబెట్టినా, ఒక మహిళ పట్ల జరిగిన అవమానానికి వ్యతిరేకంగా మహిళల స్పందనలే చూడదలిచారు. మహిళకి జరిగే అవమానం, మహిళ సమస్యేనా? మహిళలు మాత్రమే తిరస్కరించవలిసిన సమస్యేనా అది? ఆ సమస్యలో పురుషుడు నేర్చుకోవలిసిందీ, ఆగ్రహించ వలిసిందీ, ఏదీ లేదా? చర్చల్లో పాల్గొన్న పురుషులు కూడా, ఆ సమస్యని మహిళల సమస్యగానే చూశారు! 'మహిళకి ఇంత జరగడమా!' అన్నారు గానీ, మహిళకి జరిగిన అవమానమే ఆమె భర్తకీ జరిగింది, రెండో పురుషుడికీ జరిగింది. 'రాజకీయాల్లో లేని స్త్రీ గురించి అసెంబ్లీలో ఎందుకు?' అంటారు ఎంతసేపూ! రాజకీయాల్లో వున్న స్త్రీయే అయితే, ఆమె గర్భ పరీక్షల్ని అసెంబ్లీలో జరపడానికి అభ్యంతరాలు లేనట్టే అవుతుందా? ఇంకో వింత! 'ఒక భారత మహిళని అవమానించిన ఈ నేరం ఇంకోసారి జరిగితే వూరుకునేది లేదు. ఇంకోసారి జరగకూడదు' అని తుది హెచ్చరికలు! – ఇంకోసారి జరిగితే, వూరుకోరట! ఈ సారికి వూరుకుంటారు! 'ఇంకోసారి జరగకూడదు.' మొదటిసారి జరగవచ్చు! – ఆ స్త్రీకి పుట్టిన బిడ్డకి, 'డి.ఎన్.ఏ' పరీక్ష జరగాలి – అనేదేదో 'చిట్టి పొట్టి పలుకు మాత్రమే' అయినట్టు! ఈ పలుకుని, ఈ సారి క్షమిస్తారు! ఈ మొదటి పలుకే ఘోర నేరం ఎందుకు కాకుండా వుండాలి? దీన్ని అయినా ఎందుకు సహించాలి? –'సహించక ఏం చేస్తాం' అంటారా? – రేపు రెండో మహిళ మీద ఇదే జరిగితే, అప్పుడేదో చేస్తామని ప్రకటించారుగా? అది ఇప్పుడే చేసి తీరవల్సినంత క్షుద్రనేరం కాదా ఇది? 'ఇది, ఇంకోసారి జరగ కూడదు' అని చర్చకులే చేతులు దులిపేశారంటే, ఎదటి దోషులేనా అంత అగ్న్యానులు? ఇంకోసారి కూడా మళ్ళీ ఇలాగే చేస్తారా? వాళ్ళకి ఎన్నెన్నో క్షుద్ర ఉపాయాలు దొరకవా? కొత్త ప్లాను ఏదో తయారు చేస్తోనే వుంటారు. అప్పుడు, అదే మొదటిదవుతుంది! దాని మీద కూడా మళ్ళీ, 'ఇది, ఇంకోసారి జరగకూడదు' అని హెచ్చరికతో ఆప వలిసిందే కదా? ఈ మొదటిసారి నీచత్వానికే ఎటువంటి శిక్ష పడాలో, నిర్ణయించలేరా? నేరస్తులకు తక్షణం శిక్ష ఇవ్వలేక పోయినా, ఈ సారికి వదిలేశాం అన్నట్టు ప్రకటనా! 'పోలీసులు, ప్రభుత్వానికే లొంగి పని చెయ్యడం ఎందుకు?' అంటారు వీరే. మరి, పోలీసులు వుండేది ఎందుకు? అధికారంలో ఏ పార్టీ వుంటే, ఆ పార్టీ కోసమే పనిచేస్తారు. సాధారణ ప్రజల విషయంలో అయితే చెప్పనే అక్కర లేదు. నిన్న మొన్న 'మరియమ్మ' అనే దళిత శ్రామిక స్త్రీ విషయంలో ఏం జరిగింది? యజమాని చెప్పిన దొంగతనం నేరంతో, మరియమ్మని పోలీసులు అరెస్టు చేసి, లాకప్పులో కొట్టి కొట్టి చంపారని చూశాం! దొంగతనానికి శిక్ష, మనిషిని కొట్టి కొట్టి హింసించడమా? ఆ దెబ్బలతోనే ఆమె చనిపోయింది. అసెంబ్లీ సంఘటనలో, ఆందోళనకారులలో జరిగినదిగా నాకు కనపడిన విషయం ఏమిటంటే, ప్రతీ వాళ్ళూ, 'ఇది చాలా దురదృష్టం! దురదృష్టం!' అనడం. ఇంకేదైనా సందర్భంలో అయితే, 'అదృష్టం! అదృష్టం!' అంటారు. ఈ 'అదృష్టాలూ, దురదృష్టాలూ' తప్ప, నిజంగా కళ్ళ ముందు వున్న ఏ నిజాలూ, ఏ వాస్తవాలూ, ఏ దుర్మార్గాలూ, ఎవ్వరికీ కనపడలేదు. అదృష్టాలూ – దురదృష్టాలూ – ఈ 2 మాటలే. వీటితో సంతృప్తి పడతారు! నిన్న మొన్నటి సమస్యగా జరిగింది, 'దురదృష్టమే' అయితే, ఇక దాన్ని ఎవరేం చెయ్యగలరు? దానితో ఎవరు పోరాడగలరు? దురదృష్టాన్ని భరించవలిసిందే కదా? దాని మీద ఈ చర్చలెందుకు? దురదృష్టం అని తేల్చడానికా ఈ చర్చలు! "ఇంకోసారి ఇది జరగకూడదు" – అని దురదృష్టానికే చెపుతారా? చెప్పారుగా మరి. దురదృష్టం వింటుందో లేదో

# ఈ వైఫల్య ఉద్గారాలు తగ్గేదెన్నడు?




మనిషి మనుగడకు ప్రమాదకరంగా పరిణమిస్తున్న వాతావరణ మార్పులను నియంత్రించుకోగలమా? గ్లాస్గోలో ఇటీవల ముగిసిన అంతర్జాతీయ వాతావరణ సదస్సు ఈ విషయమై ఎవరిలోనూ ఎటువంటి ఆశాభావానికి ఆస్కారమివ్వలేదు. అయితే గ్లాస్గో వాతావరణ ఒప్పందంపై ప్రపంచ దేశాలన్నీ సంతకాలు చేశాయి. భూ ఉష్ణోగ్రత పెరుగుదల 1.5 డిగ్రీల సెల్సియస్‌కు మించకూడదనే లక్ష్య సాధనకు ఈ ఒడంబడిక ఏ మేరకు దోహదం చేయగలదు? 'ప్చ్'! అన్నదే నా సమాధానం. అవును, విషమిస్తున్న వాతావరణ మార్పులను ఆ ఒప్పందం అరికట్టలేదు. నేనీ వాస్తవాన్ని పదే పదే గట్టిగా చెప్పదలిచాను. నైరాశ్యమా? కావచ్చు. హరితగృహ వాయువుల ఉద్గారాల తగ్గింపునకు ఇచ్చిన హామీని నెరవేర్చేందుకు ఏ దేశమూ చిత్తశుద్ధితో ప్రయత్నించడం లేదు. అంతేకాదు, సంపన్న– వర్ధమాన దేశాల మధ్య పరస్పర అవిశ్వాసాన్ని, అపనమ్మకాన్ని గ్లాస్గో వాతావరణ సదస్సు మరోసారి స్పష్టంగా ఎత్తి చూపింది. వాతావరణ మార్పులపై పోరాడేందుకు గాను ప్రపంచదేశాల మధ్య మున్నెన్నడూ లేని స్థాయిలో సహాయసహకారాలు అత్యంత అవసరమన్న సత్యాన్ని ప్రతి దేశమూ గుర్తించేలా చేసేందుకు గ్లాస్గో సదస్సు చేసిన దోహదమేమీ లేదు. ఎంత నిరాశా నిస్పృహల్లోనూ ఎవరికైనా కించిత్ ఆశ మిణుకు మిణుకు మంటూనే ఉంటుంది కదా. గ్లాస్గో సదస్సుతో సమకూరిన లబ్ధిని కూడా వివరిస్తాను. కొవిడ్ విలయం కారణంగా రెండు సంవత్సరాల విరామం అనంతరం ప్రపంచ పర్యావరణ పరిరక్షణ ఉద్యమకారులు గ్లాస్గోలో సమావేశమయ్యారు. వాతావరణ మార్పులతోనే ప్రాకృతిక ప్రమాదాలు వాటిల్లుతున్నాయనేది నూటికి నూరు శాతం వాస్తవమని, వాటిని అదుపు చేసేందుకు తక్షణవే చర్యలు చేపట్టవలసిన అవసరముందనే సత్యాన్ని ప్రతి ఒక్కరూ అంగీకరించారు. ప్రపంచవ్యాప్తంగా భయానక వాతావరణ వైపరీత్యాలు సంభవిస్తున్నాయిబీ ఇంధన ధరలు పెరిగిపోతున్నాయి. ధరిత్రిని ఈ సంక్షోభాల నుంచి సంరక్షించుకోవాలంటే హరితగృహ వాయువుల ఉద్గారాలను ఈ దశాబ్దం ముగిసేలోగానే తగ్గించుకుని తీరాలి. ఈ విషయంలో ఏమాత్రం జాప్యం జరిగినా మానవాళి భవిష్యత్తు ఛిద్రమై పోతుంది. గ్లాస్గో వాతావరణ ఒడంబడికలోని ప్రాథమిక, ప్రమాదకర లోపం దాని ఆరంభంలోనే బయటపడింది. 'కొంతమందికి వాతావరణ న్యాయభావన ఎంత ముఖ్యమో ఈ ఒప్పందం గుర్తించిందని' చాలా చులకనగా అందులో వ్యాఖ్యానించారు. దీంతో, వాతావరణ మార్పుల నియంత్రణకు ఆ ఒడంబడిక ప్రతిపాదించిన కార్యాచరణ ప్రణాళిక కూలిపోయింది. నేను ఈ విషయాన్ని ఇంత నిష్కర్షగా ఎందుకు చెబుతున్నాను? వాతావరణ మార్పులు అనేవి గతకాలానికి, వర్తమానానికి, భవిష్యత్తుకు సంబంధించిన వ్యవహారాలు. నిర్దిష్ట దేశాలు (అమెరికా, 27 యూరోపియన్ యూనియన్ దేశాలు, బ్రిటన్, కెనడా, ఆస్ట్రేలియా, జపాన్, రష్యా, మరీ ముఖ్యంగా ఇప్పుడు చైనా) భూతాపం పెరుగుదలకు కారణమవుతున్న హరితగృహ వాయువుల ఉద్గారాలలో 70 శాతానికి కారణంగా ఉన్నాయన్న వాస్తవాన్ని మనం కొట్టివేయలేము. అయితే ప్రపంచ జనాభాలో 70 శాతం మంది ప్రజల అభివృద్ధి హక్కును గౌరవించాల్సిన అవసరం ఉంది. ఈ జనాభా ఉన్న పేద, వర్ధమాన దేశాలు అభివృద్ధిపథంలో ముందుకు సాగుతున్న కొద్దీ వాతావరణంలోకి భూతాప కారక ఉద్గారాల పెరుగుదలకు దోహదం చేస్తాయి. ఈ మౌలిక వాస్తవం దృష్ట్యానే వాతావరణ న్యాయం అనే భావన కొంతమందికి అత్యవసరం. ఆ భావన వారికి 'ముఖ్యం' అని చులకనభావంతో చూడడం తగదుగాక తగదు. గ్లాస్గో ఒడంబడికలో ఈ అవగాహన కొరవడింది. ఇదే అసలు సమస్య. కనుకనే సదస్సు ముగింపులో జాప్యం జరిగింది. బొగ్గు వినియోగం తగ్గింపు విషయమై వాద ప్రతివాదాలు జరిగాయి. యూరోపియన్ యూనియన్ ప్రతినిధి ఒకరు వర్ధమానదేశాల వారి వాదనలను ఆక్షేపించారు. వాతావరణ మార్పులను అదుపుచేయాల్సిన ఆవశ్యకతను గుర్తించడం లేదని తీవ్రస్వరంతో అన్నారు. మరి పేదదేశాలు తమ అభివృద్ధి హక్కును ఎలా వదులుకుంటాయి? బొగ్గుపై ఆధారపడకుండా ఉండడం వాటికెలా సాధ్యమవుతుంది? అలా సాధ్యమయ్యేలా, ధనికదేశాలు వాటికి తమ సహాయసహకారాలను అందిస్తాయా? ఇవన్నీ ప్రశ్నలే సమాధానాలు లేని ప్రశ్నలు (అన్నట్టు యూరోపియన్ యూనియన్‌కు చెందిన అనేక దేశాలలో బొగ్గు వినియోగాన్ని ఇంకా పూర్తిగా నిలిపివేయలేదు. మరి ఈ ప్రతినిధి పేదదేశాలను ఎలా ఆక్షేపించాడు?). యూరోపియన్ యూనియన్‌తో సహా సంపన్నదేశాలు ఇప్పటికే శిలాజ ఇంధనాల వాడకంతో వాతావరణంలో విడుదల చేసిన హరితగృహ వాయువుల మూలంగా సంభవిస్తున్న వాతావరణ వైపరీత్యాలకు, వాటి కంటే ఎక్కువగా పేద, వర్ధమానదేశాలు అల్లల్లాడిపోతున్న కాలమిది. అయినా తమ పారిశ్రామిక కార్యకలాపాలతో పర్యావరణానికి చేసిన నష్టాన్ని నివారించేందుకు అన్ని విధాల పూనుకుంటామని హామీ ఇచ్చిన సంపన్నదేశాలు తమ మాట మీద నిలబడ్డాయా? లేదు. ఇది చాలా సిగ్గుచేటైన విషయం. ఉత్కృష్ట మాటలతో ఉన్న సమస్య తీరిపోదు. నష్ట పరిహారాన్ని సంపూర్ణంగా చెల్లించినప్పుడు మాత్రమే పరిస్థితి మెరుగుపడుతుంది. ఈ సత్యాన్ని సంపన్నదేశాలు ఎప్పుడు పట్టించుకుంటాయి? వాతావరణ వైపరీత్యాలతో సంభవిస్తున్న వినాశనాన్ని సమర్థంగా ఎదుర్కోవడమెలా? ఆ మార్పులతో ఒక విధంగా సర్దుబాటు చేసుకోవడం వల్ల చెప్పుకోదగ్గ ప్రయోజనముంటుంది. అయితే ఇందుకు పేదదేశాలకు ఆర్థిక సహాయమందించవలసిన అవసరముంది. ఈ విషయాన్ని గ్లాస్గో ఒడంబడిక అంగీకరించింది. ఇదొక్కటే అది సాధించిన ప్రగతి అని చెప్పవచ్చు. ఇది నిజవే కానీ, ఈ విషయంలో ఆ ఒడంబడిక మరేమీ పటిష్ఠ చర్యలు ప్రతిపాదించలేదు. పేదదేశాలకు సహాయపడే విషయమై సంపన్నదేశాలు నిర్దిష్ట హామీలు ఏమీ ఇవ్వలేదు. వాతావరణ మార్పులను అరికట్టేందుకై పేదదేశాలకు 2020 సంవత్సరం నాటికి పదివేల కోట్ల డాలర్ల ఆర్థిక సహాయమందిస్తామన్న సంపన్న దేశాల హామీ హామీగానే ఉండిపోవడం పట్ల గ్లాస్గో ఒప్పందం తీవ్ర విచారం వ్యక్తం చేసింది. వాతావరణ ఆర్థిక వనరులు (క్లైమేట్ ఫైనాన్స్) సమకూర్చడం సంపన్నదేశాల నైతిక బాధ్యత. దీనిని తమ 'దాతృత్వం'లో భాగంగా గతంలో అవి పరిగణించాయి. ఇప్పుడు ఆ ఉదార వితరణకు సంపన్నదేశాలు స్వస్తి చెప్పాయి. అలాంటి చెల్లింపులు ఇక ఉండబోవని అమెరికా తదితర దేశాలు స్పష్టం చేశాయి. ఇటువంటి ఆర్థిక తోడ్పాటు నందించడం సంపన్న దేశాలకు ఇష్టం లేదు కనుకనే గ్లాస్గో ఒడంబడికలో వాతావరణ న్యాయ భావన కొంతమందికి అత్యంత ముఖ్యమయిందని చులకనగా పేర్కొనడం జరిగింది. అయితే వాతావరణంలో సంచితమైన కార్బన్‌డయాక్సైడ్ ఉద్గారాలకు బాధ్యత తమదే గనుక వాటి తగ్గింపునకు సంపన్న దేశాలు పూర్తి బాధ్యత వహించితీరాలి. సమస్యను సృష్టించిన వారే సమస్యను పరిష్కరించి తీరాలి. ఉద్గారాలకు కారణం కాని దేశాల అభివృద్ధి హక్కును అంగీకరించి తీరాలి. ఆర్థిక వనరుల రూపేణా, సాంకేతికతల రూపేణా ఆ దేశాలకు సహాయమందించాలి. కర్బన ఉద్గారాలు స్వల్పస్థాయిలో ఉండేలా తమ అభివృద్ధి కార్యకలాపాలను నిర్వహించుకోవడంపై పేదదేశాలు శ్రద్ధ చూపాలి. పరస్పర ఆధారితమైన ఈ ప్రపంచంలో అన్ని దేశాల మధ్య, మరీ ముఖ్యంగా వాతావరణ మార్పులపై పోరులో సహాయసహకారాలు ఎంతైనా అవసరం. బొగ్గు వినియోగానికి స్వస్తి చెప్పవలసిందే. అయితే అది దశల వారీగా జరగవలసిన అవసరముంది. పేదదేశాలకు సంపన్నదేశాలు చిత్తశుద్ధితో ఆర్థిక సహాయమందించినప్పుడే ఇది సాధ్యమవుతుంది. మానవ మనుగడకే ముప్పు వాటిల్లుతున్న విపత్సమయంలో విశాల హృదయంతో సహాయమందించకపోతే ఎలా?

# కార్మిక కుటుంబాల ఆత్మబంధువు



స్వతంత్ర కార్మికసంఘాల సమాఖ్య (ఎఫ్ఐటియు) వ్యవస్థాపకులు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో, ముఖ్యంగా, ఉత్తరాంధ్ర, తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో కార్మికపోరాటాల నిర్మాత, ఉత్తమ కమ్యూనిస్టు యోధుడు వుప్పులూరి సుబ్బారావు (1924- 1998) ఆంధ్ర కార్మిక లోకానికి చిరపరిచితులే. ఆర్టీసీలో ఎన్.ఎంయు ఉమ్మడి రాష్ట్ర ఉపాధ్యక్షులుగా, యునైటెడ్ వర్కర్స్ యూనియన్ వ్యవస్థాపక అధ్యక్షుడిగా ఆయన అనేక కార్మికపోరాటాలకు నాయకత్వం వహించారు. రాజమండ్రి పేపరుమిల్లు, పిఠాపురం పంచదారమిల్లు, గోదావరి ఫెర్టిలైజర్స్, ఫుడ్స్ ఫ్యాట్స్ (ఎడిబుల్ ఆయిల్), పరిశ్రమలో, ప్రైవేట్ రవాణారంగంలో మొదలగు పరిశ్రమలలో మరపురాని కార్మికపోరాటాలను నిర్మించారు. కార్మిక–కర్షక విప్లవం ద్వారా ఈ దేశంలో నిజమైన ప్రజాస్వామ్యం, సమసమాజం సాధించాలన్న లక్ష్యసాధనకు అనుగుణంగా కార్మికోద్యమాన్ని మలచాలన్న కృషికి ఆయన తన జీవితాన్ని అంకితం చేశారు. యువకుడిగా ఉన్నప్పుడే వుప్పులూరి కమ్యూనిస్టు పార్టీలో చేరి ఆ సిద్ధాంతాలను లోతుగా వంటబట్టించుకున్నారు. స్వస్థలం పిఠాపురం ప్రాంతంలో జమీందారీ వ్యతిరేక రైతాంగపోరాటాలలో చురుకుగా పాల్గొన్నారు. 'ప్రకాశం ఆర్డినెన్స్' కాలం (1948%--%51)లో కమ్యూనిస్టులను పట్టుకుని కాల్చిచంపే విధానాలను ఎదుర్కొంటూ, రహస్య జీవితాన్ని గడుపుతూ ఆయన ఉద్యమంలో పాల్గొన్నారు. పార్టీ విధానాలలో భాగంగా పిఠాపురం దళిత పారిశుద్ధ్య కార్మికుల హక్కుల కోసం ఆ కుటుంబాలు మరచిపోలేని విధంగా పోరాడారు. తండ్రిని, బ్రాహ్మణ కుల కట్టుబాట్లను ధిక్కరించి, ఆ కార్మికులతో మమేకమై, అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాటం సాగించారు. భారత కమ్యూనిస్టు ఉద్యమంలో మితవాద, అతివాద, అవకాశవాద, వర్గసంకర విధానాలను వుప్పులూరి బలంగా వ్యతిరేకించారు. ప్రజావిప్లవపంథాను సమర్థించారు. 1980లలో సిపిఎం నుంచి బయటకు వచ్చి, స్వతంత్ర కార్మికసంఘాల సమాఖ్య– ఎఫ్ఐటియును స్థాపించారు. ఆ సంస్థ ముఖ్యనాయకుడిగా స్వతంత్రంగా ఎన్నో విశిష్టమైన కార్మికపోరాటాలను నడిపి, వేలాది కార్మిక కుటుంబాల నుంచి 'గురువు'గారుగా గౌరవాభిమానాలను పొందారు. 'ఉమ్మడి నెగోషియేటింగ్ కమిటీ' వంటి ప్రయోగాలతో విభిన్న కార్మికసంఘాలకు, కేటగిరీలకు, కులాలకు చెందిన వందలాది కార్మికులను ఒకే పోరాటశక్తిగా ఐక్యం చేసి, పోరాడించి, కార్మికులకు అనేక హక్కులు, విజయాలు సాధించారు. ముఖ్యంగా క్యాజువల్, కాంట్రాక్టు కార్మికుల హక్కుల కోసం ప్రత్యేక శ్రద్ధతో పోరాడడం, వారికీ రెగ్యులర్ కార్మికులకు మధ్య పోరాట ఐక్యతను సాధించడం ఒక విధానంగా పాటించారు. సిపిఐ(ఎంఎల్) –లిబరేషన్ పార్టీలో కొంతకాలం (1989–1992) పనిచేశారు. ఐపిఎఫ్, ఎఐసిసిటియు సంస్థల అఖిలభారత అధ్యక్షుడిగా ప్రశంసనీయమైన సేవలం దించారు. అయితే దేశంలో జాతుల సమస్యపై విభేదించి, స్నేహపూర్వకంగానే బయటకు వచ్చేశారు. కార్మికుల కుటుంబాలే తన కుటుంబంగా, కార్మిక సంఘాల కార్యాలయాలే ఇల్లుగా, కార్మిక పోరాటాలే ఊపిరిగా వుప్పులూరి జీవించారు. తమ కోసం ఏమి చేసారన్నది ఆలోచించకుండా, భార్యాబిడ్డలు ఆయన ఉద్యమ జీవితానికి సంపూర్ణ సహకారం అందించారు. వేలాది కార్మికులు అరుణ పతాకాలతో వెంటరాగా సాగిన ఆయన అంతిమ యాత్ర కార్మిక, కమ్యూనిస్టు ఉద్యమనేతగా ఆయన ఔన్నత్యాన్ని చాటిచెప్పింది. ఆ సందర్భంగా జరిగిన వుప్పులూరి సంస్మరణసభలో ప్రముఖ విప్లవకవి జ్వాలాముఖి చేసిన ఉపన్యాసాలు ఇప్పటికీ విప్లవ స్ఫూర్తిని రగిలిస్తూనే ఉన్నాయి. వుప్పులూరి సుబ్బారావు జీవితం, ఆలోచనలు, కృషి అందిస్తున్న స్ఫూర్తితో దేశంలోని కార్మికుల, వివిధ జాతుల విముక్తి ఉద్యమాలను నిర్మించడమే ఆయనకు నివాళి.

## గ్యార్మీ పండుగ వేడుకల్లో పాల్గొన్న అపూర్వ సోదరులు



ఒంగోలు : ప్రజల సంక్షేమమే వారి లక్ష్యం., ప్రత్యేకించి ముస్లింల అభ్యున్నతియే ధ్యేయంగా, అహర్నిశలు అలుపెరగకుండా, నిరంతరం కృషి చేస్తున్న, అపూర్వ సోదరులు వారు.., ఒకరేమో బిజెపి మైనారిటీ మోర్చా ఫార్మర్అధ్యక్షులు షేక్.ఖలీఫాతుల్లాభాషా కాగా.., మరొకరు జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్..,పార్టీలు వేరైనా, వారి లక్ష్యం ఒక్కటే., అదే ప్రజా సంక్షేమం, ముస్లింల శ్రేయస్సు అని, ముస్లిం సోదరులు వారికి ఘన స్వాగతం పలికారు. మర్యాదపూర్వకంగా సన్మానించి, ఈ వేడుకల్లో పాల్గొనేందుకు సాదరంగా ఆహ్వానించారు. ఒంగోలు నగరం శివారుప్రాంతాల్లో ఉన్న, పీర్లమాన్యం కాలనీలోని, శ్రీ హాజరత్ మహబూబ్ సుభాని దర్గా 20 వ ఉరుసు,మరియు గ్యార్మీ పండుగవేడుకలో,బీజేపీ మైనారిటీ మోర్చా ఫార్మేర్ రాష్ట్ర అధ్యక్షుడు షేక్.ఖలీఫాతుల్లా బాషా సోదరుడు, జనసేన పార్టీ ప్రకాశం జిల్లా అధ్యక్షుడు షేక్.రియాజ్ తో కలసి, పండుగ జండాల వద్ద ప్రార్ధన చేశారు.

## సచివాలయాలను ఆకస్మిక తనిఖీలు చేసిన జిల్లా జాయింట్ కలెక్టర్



వేటపాలెం(ఒంగోలు) :వేటపాలెంమండలంలో సచివాలయాలను జిల్లా జాయింట్ కలెక్టర్ వెంకట మురళి ఆకస్మిక తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి వైఎస్.జగన్ ఆదేశాలమేరకు సచివాలయాలను తనిఖీలలో భాగంగా, వేటపాలెం మండలంలో ఉన్న సచివాలయాలను తనిఖీ చేయడం జరిగింది.సిబ్బంది హాజరు,ఎవరికి కేటాయించిన పనులు వారు సరిగా చేస్తున్నారా లేదా అని,పరిశీలించడం జరిగింది.అదేవిధంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందరికి అందుతున్నాయా లేదా అని కూడా పరిశీలించడం జరిగింది అని తెలిపారు.

## బి.సి జనగణ అసెంబ్లీలో తీర్మానం చేసిన జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం



చిలకలూరిపేట (ప్రజాపాలన ప్రతినిధి)కులాల వారీగా బీసీ జనగణన చేపట్టాలని కోరుతూ ఏపీ ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టిన సందర్భంగా పట్టణంలోని వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ముఖ్యమంత్రి వై.యస్.జగన్ మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన బీసీ నాయకులు,కార్యకర్తలు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇన్ని సంవత్సరాలలో ఎంతో మంది రాజకీయనాయకులు వచ్చారు ఎవరు వచ్చిన మమ్మల్ని ఓట్ బ్యాంక్ కింద చూసారు గాని అసలు మా జనాభా ఎంత ఉన్నారు అని ఏనాడూ పట్టించుకోలేదు, జనగణన లేకపోవడంతోనే బీసీలు వెనుకబడిపోయారని, సామాజికంగా, ఆర్థికంగా బీసీలకు న్యాయం జరగడం లేదని, బీసీల సంఖ్య తెలిస్తేనే వారికి న్యాయం జరుగుతుంది అని ముఖ్యమంత్రి జగన్ బీసీలను రాజకీయంగా, ఆర్థికంగా పైకి తేవటమే లక్ష్యంగా కులగణన చేయాలని కేంద్రాన్ని కోరుతూ తీర్మానం చేసారని,బీసీ లు అందరం ముఖ్యమంత్రి జగన్ కి రుణపడి ఉంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ షేక్ రఫాని,మార్కెట్ యార్డ్ చైర్మన్ మద్దిరాల విశ్వనాథం,పట్టణ అధ్యక్షుడు పఠాన్ తలహ ఖాన్,ప్రధాన కార్యదర్శి మారుబోయిన నాగరాజు,రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ డైరెక్టర్ కొండెబోయిన అనూష,కౌన్సిలర్లు అన్నపురెడ్డి శ్రీలక్ష్మి,బిట్రా రాజేంద్ర,చెంబేటి భారతి,చెమిటిగంటి పార్వతి,మస్తాన్ వలి,బేరింగ్ మౌలాలి, నాయకులు నిడమానూరు సాంబశివరావు,ఉప్పాల భాస్కర్,గుంజి పద్మ,పల్లపు లక్ష్మీనారాయణ,రంగయ్య,కాకుమాను సరోజినీ,కొండవీటి ఆంజనేయులు,అన్నపురెడ్డి వాసు,అన్నపురెడ్డి రాజు,అన్నపురెడ్డి రాఘవ,సతీష్,సత్యం బాబు,అంకారావు,ప్రభావతి, నారాయణమ్మ, ఒంటిపులి శ్రీను,షేక్ నాగుల్ మీరా,సాంబశివరావు , మరియు పలువురు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాలలో రికార్డులు సక్రమంగా ఉండాలి : ఎంపీపీ మేకల. శారద శ్రీనివాసరెడ్డి



కాంచవరం, నవంబర్26...ప్రజాపాలన ప్రతినిధి :చిన్నారులకు అంగన్వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారం సక్రమంగా చేరుతుందా లేదా అని పరిశీలించేందుకు ఎంపీపీ మేకల శారదా శ్రీనివాస్ రెడ్డి మండలంలోని గాదెవారిపల్లి, ఇనుపరాజుపల్లి, కాచవరం గ్రామాల్లో అంగన్వాడీ కేంద్రాలను శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మేకల శారదా శ్రీనివాసరెడ్డి పాఠశాలలకు చేరుకొని రికార్డులను పరిశీలించారు. అక్కడ పౌష్టికాహారం అమలు తీరును కూడా వారు పరిశీలించారు. ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులకు గర్భిణీ స్త్రీలకు పౌష్టిక ఆహారాన్ని అందిస్తుందని గ్రామాల్లో అంగన్వాడీ కార్యకర్తలు చిన్నారులు గర్భిణుల విషయంలో తగు శ్రద్ధ తీసుకొని ఆహారం అందించాలని వారు ఆదేశించారు. అలాగే చిన్నారుల విషయంలో అంగన్వాడీ కార్యకర్తలు ప్రత్యేక శ్రద్ధ వహించి వారికి ప్రభుత్వ పరంగా వచ్చే అన్ని సదుపాయాలను వారికి అందే విధంగా చూడాలని వారు కోరారు. కాచవరం ఎలిమెంటరీ పాఠశాలలో నిర్వహిస్తున్న అంగన్వాడి కేంద్రం లో రిజిస్టర్ సక్రమంగా లేకపోవడంతో మరోసారి ఇలాంటి పొరపాటు చేయొద్దని రికార్డులు సక్రమంగా ఉండేలా చూడాలని అంగన్వాడీ కార్యకర్తలను సూచించినట్లు ఎంపీపీ తెలిపారు. వీరి వెంట ఆయా గ్రామాల సర్పంచులు ఎంపీటీసీ సభ్యులు మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## రాణ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో రాజ్యాంగం ప్రవేశపెట్టిన దినోత్సవం




గన్నవరం, ప్రజాపాలన ప్రతినిధి నవంబర్ 26:బాపులపాడు మండలంహనుమాన్ జంక్షన్ లో రాణ వెల్ఫేర్ సొసైటీ వారు మనకు 1947 ఆగస్టు 15 న స్వాతంత్రము వచ్చినది. రాజ్యాంగము తయారు చేయడానికి ఎంతోమంది మేధావులు ఎన్నో దేశాల రాజ్యాంగాలను పరిశీలించి , ఎన్నో అంశాలతో చాలా కాలం పాటు కృషి చేసి రూపొందించారు. ఈ రాజ్యాంగము తయారు చేయటానికి రాజ్యాంగ పరిషత్ ఏర్పడింది. దీనికి అధ్యక్షుడుగా డాక్టర్ బాబు రాజేంద్ర ప్రసాద్ ఎన్నికయ్యారు. 1947 ఆగస్టు 29 న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఛైర్మన్ గా రాజ్యాంగ ముసాయిదా కమిటీ ఏర్పడింది. అనేక సవరణల అనంతరము 1949 నవంబరు 26 న భారత రాజ్యాంగాన్ని రాజ్యాంగ పరిషత్ ఆమోదించింది.రాజ్యాంగాన్ని ప్రవేశపెట్టి 72 సంవత్సరాలు అయిన సందర్భంగా రాణా వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో, రాజ్యాంగంలో ఉన్న మన హక్కులు ఈ సందర్భంగా గుర్తు చేసుకొని ప్రతిజ్ఞ చేశాము-ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ చలమలశెట్టి వీరరాఘవయ్య, గ్రంథాలయ పాలకులు షేక్ రహీమ్, రాణా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు సుంకర సాంబ శివ రాయల్, తదితరులు పాల్గొన్నారు.

## కక్ష సాధింపు చర్యలను అనుసరిస్తున్న వైసీపీ ప్రభుత్వం: నాదెండ్ల మండల అధ్యక్షులు బండారుపల్లి సత్యనారాయణ



చిలకలూరిపేట:(ప్రాజపాలన ప్రతినిధి)నాదెండ్ల మండలం సాతులూరు గ్రామంలో వైసీపీ కక్ష సాధింపు చర్యలు కొనసాగిస్తూనే ఉన్నాయి. గత ప్రభుత్వంలో గ్రామాల అభివృద్ధి కోసం సిమెంట్ రోడ్లు వేసి ఆ బిల్లులను వైసీపీ ప్రభుత్వం ఇవ్వకుండా కక్ష సాధింపు చర్యలు చేపట్టడంతో, రోడ్లు వేసిన బిల్లులు త్వరగా అందజేయాలని కోర్టులో వేశారన్న ఒక నెపం చూపిస్తూ, రోడ్లు వేసిన మూడున్నర సంవత్సరాల తర్వాత విజిలెన్స్ అధికారులు సాతులూరు గ్రామానికి వచ్చి గ్రామంలోని సిమెంట్ రోడ్లను కోరలు కోయడం(పాడు చేయడం) ఎంతో దుర్మార్గమైన చర్య అని నాదెండ్ల మండల టిడిపి అధ్యక్షులు బండారుపల్లి సత్యనారాయణ అన్నారు.ఇదేమని విజిలెన్స్ అధికారులను అడిగితే పై నుండి అధికారుల ఒత్తిడి అని చెప్పడం విస్మయానికి గురి చేస్తుందని ఆయన తెలిపారు. రోడ్లు వేసిన బాధితుల కుటుంబాలు ఈ రోజుకు కూడా ఎంతో ఆర్థికంగా చితికిపోయి ఎన్నో ఇబ్బందులు గురవుతున్నారని అన్నారు.. చేతనైతే అభివృద్ధి చేసి ప్రజల పక్షాన నిలబడాలి గాని, ప్రజలకి అన్యాయం చేస్తూ అరాచకానికి పాల్పడటం వైసిపి ప్రభుత్వానికే చెందుతుందని, "ప్రజలకు మంచి చేద్దాం - అభివృద్ధి చేద్దాం" అని కాకుండా తెలుగుదేశం పార్టీ నాయకుల పై కక్ష తీర్చుకోవడమే పనిగా ఈ వైసీపీ ప్రభుత్వం అనుసరిస్తుందని, ఇటువంటి దుర్మార్గమైన చర్యలు, అరాచక పనులు, కుట్రలు మానుకోకపోతే పెద్ద ఎత్తున ఉద్యమించేందుకు కూడా వెనుకాడమని బండారు పల్లిసత్యనారాయణ హెచ్చరించారు.

## సిపిఐ ఆద్వర్యంలో రాజ్యాంగ పరిరక్షణ దినోత్సవం



చిలకలూరిపేట:(ప్రజాపాలన ప్రతినిధి)రాజ్యాంగాన్ని పరిరక్షించి దేశాన్ని రక్షించాలనే సమరశీల ఉద్యమాలు నిర్వహించాలని సిపిఐ ఏరియా ఇంచార్జి కార్యదర్శి నాగభైరు రామ సుబ్బాయమ్మ అన్నారు. శుక్రవారం సిపిఐ జాతీయ పిలుపులో భాగంగా స్థానిక సీపీఐ కార్యాలయంలో రాజ్యాంగ పరిరక్షణ దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి పులమాలతో నివాళులు అర్పించి ఆమె ఈ సందర్భంగా మాట్లాడుతూ రాజ్యాంగం అమలులోకి వచ్చి ఏడు దశాబ్దాలు గడిచిపోయినా దాని లక్ష్యాలు ఇప్పటికీ నెరవేరలేదని, ప్రస్తుతం దేశంలో కొనసాగుతున్న అసహన ధోరణితో లౌకికత్వం ప్రమాదంలో పడిందని అన్నారు. బిజెపి, ఆర్ఎస్ఎస్ లకు రాజ్యాంగంపై విశ్వాసం లేదని, రాజ్యాంగాన్ని మారుస్తామని అనేక మంది బిజెపి ఎంపీలే వ్యాఖ్యానించారని గుర్తు చేసారు. దేశంలో ప్రజాస్వామ్య విలువలు రోజురోజుకు దిగజారిపోతున్నాయని, ప్రభుత్వాలు నియంత పోకడలతో నిర్ణయాలు తీసుకోవటం, ఒంటెద్దు పోకడలతో వాటిని అమలు చేయాలని చూడటం ప్రజాస్వామ్యాన్ని నీరు గార్చడమేనని అన్నారు. దేశంలోని అన్ని వర్గాలకు సామాజిక న్యాయం జరగాలంటే సామ్యవాద సిద్ధాంతం అమలు చేయాలని, దానిని ఉద్దేశపూర్వకంగా పక్కన పెట్టి పెట్టుబడిదారీ, కార్పొరేట్ వ్యవస్థలను బిజెపి ప్రభుత్వం పెంచి పోషిస్తున్నదన్నారు. జాతి, మత, లింగ, కుల, ప్రాంత సంబంధం లేకుండా అందరికి రాజ్యాంగం ప్రాథమిక హక్కులను కల్పించిందని, వాటిని పరిరక్షించుకోవాల్సిన భాద్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవై ఎఫ్ జిల్లా కార్యదర్శి షేక్ సుభాని,ఏఐటీయూసీ కార్యదర్శి దాసరి వరహాలు,మహిళ సమాఖ్య ఏరియా కార్యదర్శి చేరుకుపల్లి నిర్మల,నాదెళ్ల మండల సీపీఐ కార్యదర్శి పర్వతనేని హనుమంతరావు,సీపీఐ ఏరియా కౌన్సిల్ సభ్యులు చేరుకుపల్లి సృజన్, మోటార్ రివైండింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు షేక్ బాజి, సి.ఆర్ భారతి, ఏఐవైఫ్ఏరియా నాయకులు సౌటుపల్లి చినబాబు, చంద్ర నరసింహారావు, ఖాదరబి, తదితరులు పాల్గొన్నారు.

## రైతుల పోరాటానికి మద్దతుగా సీఐటీయూ నిరసన




చీరాల(ఒంగోలు) : వ్యవసాయ నల్ల చట్టాలు రద్దు చేయాలని, విద్యుత్ చట్టసవరణ బిల్లు రద్దుచేయాలని కోరుతూ ఢిల్లీలో రైతు లు చేపట్టిన పోరాటానికి ఒక సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా, సీఐటీయూ చీరాల పట్టణ కమిటీ ఆధ్వర్యంలో చీరాల ఆర్టీసీ బస్టాండ్ వద్ద సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ, నిరవధికంగా దేశరాజధానిలో కొనసాగుతున్న రైతుల పోరాటం చారిత్రాత్మక పోరాటం అన్నారు, ఈ పోరాటం నిరంకుశ మోడీ ప్రభుత్వం మెడలు వంచి, నల్ల చట్టాలు రద్దు చేయించింది అన్నారు. పోరాటంలో అసువులు బాసిన 700 మంది రైతులకు జోహార్లు అర్పించారు. మద్దతు ధర చట్టం కోసం, స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల అమలుకోసం కొనసాగుతున్న పోరాటానికి సంఘీభావం ప్రకటించారు. వీటితో పాటు కార్మికులకు నష్టం కలిగించే, కార్మిక లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు ఎమ్. వసంతరావు, కొండ్రు ఎలీషా, బి.పోతురాజు, దావీదు, సీపీఎం నాయకులుఎన్. బాబురావు, డి. నారపరెడ్డి, ఎస్.పి. నాయకులు ఎస్డి.బాబు, దళిత సంఘాల నాయకులు శీలం.రవికుమార్, ఇతర సంఘాలనాయకులు కె.పోతురాజు, రమేష్, కోటేశ్వరరావు, కె.గోపి, ఐ.వి.ప్రసాద్, బి.సుబ్బారావు.శీలం రవికుమార్, ఆంజనేయులు, పి.కాలేషా తదితరులు పాల్గొన్నారు.

## ఎయిమ్ ఫర్ సేవ సంస్థ నందు మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభం



చీరాల(ఒంగోలు) : ఎయిమ్ ఫర్ సేవ సంస్థ నందు చుండూరు అనంత కుమార్ ఆర్థిక సహకారంతో, ఏర్పాటుచేసిన మినరల్ వాటర్ ప్లాంట్ ను, పట్టభద్రుల సంఘం అధ్యక్షులు ప్రత్తి వెంకట సుబ్బారావు ప్రారంభించారు. అదేవిధంగా హాస్టల్ లో ఉన్నటువంటి,విద్యార్థుల విద్యాభివృద్ధికి దోహదపడేందుకు, సహకారం అందించడానికి ముందుకువచ్చిన ట్యూటర్ మానసకు,స్వామి స్థైర్యనంద సరస్వతి స్వామీజీ ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా సుబ్బారావు మాట్లాడుతూ, దాత అనంతకుమార్కు సంఘం తరపున ధన్యవాదములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టభద్రుల సంఘంసభ్యులు ఊటుకూరి కోటిస్వామి గుప్తా, తూనుగుంట్ల మానస మరియు సమస్త సేవక్ సుబ్రహ్మణ్యం, లక్ష్మీ తదితర సభ్యులు పాల్గొన్నారు.

## నిధులు మళ్లిస్తే అభివృద్ధి ఎలా..? పంచాయితీల నిధులను తిరిగి ఇవ్వాలి: జవ్వాజి మదన్ మోహన్

### రైతులను ఆదుకోవాలి: అంబటి సోంబాబు



చిలకలూరిపేట:(ప్రజాపాలన ప్రతినిధి) మండలంలోని, గ్రామ సర్పంచులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరూ పట్టణంలోని ఎంపీడీవో ఆఫీస్ మరియు పట్టణ తహసీల్దార్ కార్యాలయం యందు, కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ఆర్థిక సంఘాల నిధులతో పాటు, స్థానికంగా పన్నుల రూపంలో వసూలైన సాధారణ నిధులను గుట్టుచప్పుడు కాకుండా రాష్ట్ర ప్రభుత్వం లాగేసుకున్న విధానాన్ని మరియు వర్షాల వల్ల పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ, ఎంపీడీవో కి మరియు తహసీల్దార్ కి వినతి పత్రాలు అందించడం జరిగింది. ఈ సందర్భంగా చిలకలూరిపేట మండల అధ్యక్షులు జవ్వాజి మదన్ మోహన్ మాట్లాడుతూ, పంచాయితీల నిధుల్ని రాష్ట్ర ప్రభుత్వ ఖాతాలోకి దారి మళ్ళి0చడం వల్ల గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం పంచాయతీలకు నిధులు ఇవ్వకపోగా కేంద్రం విడుదల చేసిన నిధులను లాక్కోవడం దౌర్భాగ్యం అన్నారు. అభివృద్ధి కోసం కేంద్రం కేటాయించిన నిధులను రాష్ట్ర ప్రభుత్వం దారి మళ్ళించడం రాజ్యాంగ విరుద్ధమని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రం విడుదల చేసిన నిధులను రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చేయాలని డిమాండ్ చేశారు. ఇందుకోసం న్యాయస్థానాలను ఆశ్రయించడమే కాకుండా పెద్ద ఎత్తున ఉద్యమించేందుకు కూడా వెనుకాడమని హెచ్చరించారు. చిలకలూరిపేట నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు అంబటి సోంబాబు మాట్లాడుతూ, రాష్ట్రంలో అకాల వర్షాల వల్ల పత్తి, మిర్చి,మినుము,వరి మొదలగు పంటలకు తెగులు సోకి రైతన్నలు తీవ్ర ఇబ్బందుల్లో ఉన్నారు. ఎకరాకు లక్ష రూపాయలు పెట్టుబడి పెట్టి, ఇప్పుడు కురిసిన వర్షాల వల్ల పంటలకు తెగులు సోకి పంటలు పూర్తిగా నాశనం అయ్యాయి. ఎకరాకు లక్ష రూపాయలు పెట్టుబడి పెట్టి ఆరుగాలం శ్రమించే రైతన్న తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న నేటి పరిస్థితులలో ప్రభుత్వం మీనమేషాలు లెక్కించకుండా తక్షణమే పంట నష్టపరిహారం చెల్లించి, రైతన్నకు సహాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి షేక్ కరీముల్లా, రాష్ట్ర తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి జరీనా సుల్తానా, చిలకలూరిపేట నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు అమరా రమాదేవి, రాష్ట్ర తెలుగురైతు కార్యదర్శి గుర్రం నాగ పూర్ణ చంద్ర రావు, రూరల్ మండల సెక్రెటరీ బడుగు జాకబ్ రాజు, రామచంద్రపురం సర్పంచ్ చెన్నుపాటి శంకర్రావు, కావూరు సర్పంచ్ యడ్లపల్లి తాతయ్య, కొమ్మిటినేనివారి పాలెం సర్పంచ్ అరిగెల దేవదానం, మద్దిరాల సర్పంచ్ మాలంపాటి సుబ్బారావు, పార్టీ నాయకులు గుంటు కోటేశ్వరరావు, నాగభైరుశ్రీకాంత్, గోపాల నాగేశ్వరరావు, దేశబోయిన శ్రీనివాస్ రావు, రంగారావు, రామాంజనేయులు, షేక్ ఖాసిం వలి , ఉమా, రాజు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ కార్యాలయంలో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి నివాళులు అర్పించిన నాయకులు



చిలకలూరిపేట:(ప్రజాపాలన ప్రతినిధి )భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ రోజు పట్టణంలోని వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బాబా సాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన పార్టీ నాయకులు,కార్యకర్తలు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మనదేశంలో రాజ్యాంగమే సర్వ శక్తివంతమైనది ప్రజల నుంచి పాలకుల దాకా అందరూ దాని ప్రకారమే నడుచుకోవాలి, అధికారం స్వీకరించడం అయినా, విధులు నిర్వహించడం అయినా అన్నీ రాజ్యాంగానికి లోబడే జరగాలి అని నిర్మించిన రాజ్యాంగం అన్నిటికన్నా శక్తివంతమైనది అని అన్నారు.అలానే అంబేద్కర్ ఆశయాలను నిజం చేస్తూ చిలకలూరిపేట నియోజకవర్గంలో ఎమ్మెల్యే విడదల రజిని బడుగు బలహీన వర్గాలకు పెద్దపీట వేస్తున్నారని మార్కెట్ యార్డ్ చైర్మన్ గా రెండు సార్లు యస్.సి లకు అవకాశం ఇచ్చారని,మున్సిపల్ చైర్మన్ గా ముస్లిమ్స్ కి అవకాశం ఇచ్చారని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రఫాని,మార్కెట్ యార్డ్ చైర్మన్ మద్దిరాల విశ్వనాథం,జడ్పీటీసీ కాట్రగడ్డ మస్తాన్ రావు,పట్టణ అధ్యక్షుడు పఠాన్ తలహ ఖాన్,ప్రధాన కార్యదర్శి మారుబోయిన నాగరాజు,యస్.సి సెల్ అధ్యక్షుడు బండారు వీరయ్య,కౌన్సిలర్లు కొచ్చెర్ల విజయలక్ష్మి,యడ్ల ఇందిరా,పుల్లగూర అనురాధ,కోట నాయక్,సొసైటీ అధ్యక్షులు తోట బ్రహ్మస్వాములు,నాయకులు బండారు జయకుమార్, బండారు దాసు,పిడతల సాగర్,కొప్పుల శ్యామ్ పాల్,జంగా శ్యాంసన్,కొచ్చెర్ల కిషోర్,యడ్ల సురేష్,సాతులూరి సతీష్,కొరివి రంగయ్య,మోషే,ఊసా రమేష్,నకిరికంటి శ్రీకాంత్,శొంఠి శ్రీను,రషీద్,కిలారు అశోక్ మరియు పలువురు పాల్గొన్నారు.

## ఆకస్మికంగా సచివాలయాన్ని తనిఖీ చేసిన ఆర్డీఓ రాజ్యలక్ష్మి



గన్నవరం, ప్రజాపాలన ప్రతినిధి నవంబర్ 26:గన్నవరం మండలం కేసరపల్లి గ్రామ సచివాలయాన్ని శుక్రవారం ఉదయం నూజివీడు ఆర్డీఓ రాజ్యలక్ష్మి ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె గ్రామ సచివాలయాల ద్వారా ప్రజలకు అందుతున్న సేవల గురించి అక్కడ ఉన్న సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మి మౌనిక, గన్నవరం తాశీల్దార్ నరసింహారావు సిబ్బందులు తదితరులు పాల్గొన్నారు

# ప్రజాస్వామ్యానికి రాజ్యాంగమే రక్ష - ఆదిమాంధ్ర సంఘం జిల్లా అధ్యక్షుడు పొంగులేటి



గుడివాడ : ప్రపంచ ప్రజాస్వామ్య రాజ్యాంగాలను అధ్యయనం చేసి మేలు రకం ప్రజాస్వామిక వ్యవస్థను రూపొందించడంలో అంబేద్కర్ కృషి అనన్య సామాన్యమైదనీ కృష్ణా జిల్లా ఆదిమాంధ్ర సంఘం అధ్యక్షుడు పొంగులేటి జయరాజ్ అన్నారు. రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకుని శుక్రవారం స్థానిక గౌరీశంకరపురంలోని డా॥ బి.ఆర్.అంబేద్కర్ మెమోరియల్ భవన్‌లో అంబేద్కర్ చిత్రపటానికీ పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అధితిగా పాల్గొన్న 2టౌన్ సి.ఐ దుర్గారావు, ఎం.ఆర్.పి ఎస్ నాయకులు కంచర్ల సుధాకార్‌తో కలసి పొంగులేటి మాట్లాడుతు డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని భారత రాజ్యాంగాన్ని రచించడం జరిగిందని, మహానుభావుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్లే ఈ రోజున భారతదేశంలో ప్రజలు సుఖశాంతులతో జీవిస్తున్నారని తెలిపారు, ప్రపంచ రాజ్యాంగాలలో భారతదేశ రాజ్యాంగం ఉన్నతమైనదని, ప్రతి ఒక్క భారతీయుడు గర్వించ దగ్గ విషయం అని అన్నారు, బాబాసాహెబ్ అంబేద్కర్ వంటి మహానుభావులు జన్మించిన భారతదేశంలో మనం జన్మంచడం అదృష్టమన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి బొడ్డు విల్సన్‌బాబు సభ్యులు మెండా కిరణ్‌కుమార్, కారే జోషప్, తుమేటి ప్రసాద్, మెండు జోజిబాబు, డి.హిమేశ్‌బాబు, వల్లభపురం బుజిబాబు, ప్రసాద్, పల్లేకొండ సునీత, అత్తాటి సాల్మన్, సురేష్, బండి అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

హిందూ మాల, క్రిస్టియన్ మాలల పరిరక్షణ సమైక్య సంఘం అధ్వర్యంలో

సంఘం రాష్ట్ర శాఖ అధ్యక్షుడు కర్రా గాబ్రియేలు ఆధ్వర్యంలో స్థానిక నాగవరపాడు సెంటర్‌లోని డా॥ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికీ గాబ్రియేలు పూలమాలలు వేసి ఘననివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముందు చూపుతో అంబేద్కర్ వ్యవహారించి రాజ్యాంగ రచన చేపట్టారన్నారు. రాజ్యాంగం ద్వారా కల్పించబడ్డ ఫలాలను అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నదే అంబేద్కర్ ఆలోచన అని అన్నారు.

ఈ కార్యక్రమంలో గంజి వరప్రసాద్, మెండు జోజిబాబు, భూపతి నాగేశ్వరరావు, బెజం సువర్ణబాబు తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ అధ్వర్యంలో

స్థానిక శరత్ దియెటర్‌లోని వైసీపీ కార్యలయంలో అంబేద్కర్ రచిన రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకుని అయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్ళు అర్పించారు. ఈ కార్యమ్రంలో జిల్లా కార్యదర్శి వెంపటి సైమన్, తుల్లిమిల్లి యేసయ్య, జాన్ విక్టర్, మామిళ్ళ ఎలీషా, రేమల్లి నీలాకాంత్ (వ సి), అంజనేయుప్రసాద్, శేఖర్, కె.రవి, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

## మోడీప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ధర్నా



పెనుగంచిప్రోలునవంబర్ 26ప్రజాపాలనప్రతినిధి:పె నుగంచిప్రోలు మండలంలో ఆంధ్రప్రదేశ్ అఖిలపక్ష రై తు సంఘాల సమన్వయ సమితి, ట్రేడ్ యూనియన్, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మోడీ ప్రభుత్వ కర్షక కా ర్మిక ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ధర్నా ని ర్వహించి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా వా రు మాట్లాడుతూ రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చే యాలని, విద్యుత్ బిల్లుల ఉపసంహరించాలని, గిట్టుబాటు ధర చట్టం చేయాలని డిమాండ్ చేస్తూ 540 రై తు సంఘాలు దేశవ్యాప్తంగా చేస్తున్న ఆందోళన ఏడా దిగా కొనసాగుతుందని, బిజెపి ప్రభుత్వం దేశానికి అ న్నం పెట్టే రైతు వ్యవసాయాన్ని అదానీ అంబానీ వం టి కార్పొరేట్లకు కట్టబెట్టడానికి పూనుకున్నారని ఇది రైతాంగానికే కాకుండా దేశ ప్రజానీకానికి నష్టదాయక మని అందుకే అన్ని వర్గాల ప్రజలు ఈ ఉద్యమానికి మద్దతుగా నిలిచారని తెలియజేసారు. అంతేకాక పె ట్రోల్ డీజిల్ గ్యాస్ నిత్యావసర వస్తువుల ధరలు త గ్గించాలని, రైతు వ్యతిరేక చట్టాలు విద్యుత్ బిల్లురద్దు చేయాలని, కార్మిక హక్కులను ఉపాధి హామీకి నిధు లు పెంచి 200 రోజులు పని 600 వేతనం ఇవ్వాలని, కేంద్ర ప్రభుత్వం కౌలు రైతుల రక్షణ కోసం చట్టం తేవా లని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పెనుగంచి పోలు మండలంలో ఉన్న అన్ని రైతు సంఘాల నాయ కులు పాల్గొన్నారు

## వర్షాల వలన పంట నష్టపోయిన రైతులకు పరిహారం అందజేయాలి



చిలకలూరిపేట:(ప్రజాపాలన ప్రతినిధి )వర్షాల వల్ల పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం వెంటనే చెల్లించాలని కోరుతూ, యడ్లపాడు మండల తహసీల్దార్ కు వినతి పత్రం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ యడ్లపాడు మండల అధ్యక్షులు ముద్దన నాగేశ్వరరావు, జిల్లా తెలుగుదేశం పార్టీ రైతు విభాగం అధ్యక్షులు మద్దూరి వీరారెడ్డి, ఎంపీటీసీ సభ్యులు మద్దూరి శ్రీనివాసరెడ్డి, పుల్లగూర సునీల్, పోపూరి రాఘవయ్య, పావులూరి పిచ్చయ్య, పుల్లగూర జాన్, షేక్ హాఫిజ్ బేగ్, యడ్లపాడు కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## వైయస్ఆర్ సీపీ కేంద్ర కార్యాలయంలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు



అమరావతినవంబర్26ప్రజాపాలనప్రతినిధి:తాడేపల్లిలోని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయం లో రాజ్యాంగ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వ హించారు ,ముందుగా భారత రాజ్యాంగ నిర్మాత డా క్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు ,ఎమ్మెల్సీలు ,పార్టీ ముఖ్య నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళు ల ర్పించారు. డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ చిత్రప టానికి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ,పార్టీ ముఖ్య నాయ కులతో కలిసి నందిగామ శాసనసభ్యులు మొండి తో క జగన్ మోహన్ రావు పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మొండి తో క జగన్ మాట్లాడుతూ భారతదేశ ఉన్నతికి భారతరా జ్యాంగంరూపొందించబడిందనిదేశాన్నిప్రజాస్వామ్య,లౌకిక, గణతంత్ర రాజ్యం గా నిర్మించుకోవడానికి డా క్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆధ్వర్యంలో భారత రా జ్యాంగ పీఠిక రూపకల్పన జరిగిందని తెలిపారు ,ము ఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి డాక్టర్ బాబా సా హెబ్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ,రా జ్యాంగ స్ఫూర్తితో పరిపాలన కొనసాగిస్తున్నారని తె లిపారు ,బడుగు, బలహీన ,వెనుకబడిన,దళిత ,పీడి త వర్గాలకు సాంఘిక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని క ల్పించడానికి వైయస్ జగన్మోహన్ రెడ్డి కృషి చేస్తున్నా రన్నారు ఈ కార్యక్రమంలో పలువురు ఎమ్మెల్యేలు ,ఎ మ్మెల్సీలు, పార్టీ ముఖ్య నాయకులు ,కార్యకర్తలు పా ల్గొన్నారు.

## ఘనంగా భారత రాజ్యాంగ ఆమలు దినోత్సవం



నందిగామ నవంబర 26ప్రజాపాలన ప్రతినిధి: భారత రాజ్యాంగ అమలు దినోత్సవసందర్భంగా గాంధీ సెం టర్లో అంబేద్కర్ విగ్రహానికి డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ పూలమాలలు వేసి నివాళు లర్పించారుఈ సందర్భంగా జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల విద్యార్థినీవిద్యార్థులుపాల్గొన్నారుఈకార్యక్రమంలోభాగంగాఅరుణ్ కొరకు పూలతో స్వాగతం పలికారు ఈ సంద ర్భంగా అయన మాట్లాడుతూ అంబేద్కర్ ఆలోచనా విధానాలతో ఆయన బాటలో పయనించాలని ప్రభు త్వ పాఠశాలలో విద్యనభ్యసించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలనిఆయన విద్యార్థులకుసూచించారు. అంబేద్కర్.స్ఫూర్తితో తాము విద్యనభ్యసించి ఉ న్నతంగా ఎదగటానికి కష్ట పడతామని చిన్నారులు తెలియ జేశారు.

## తిరుపతిలో రాజ్యాంగ పీఠిక ఆమోద దినోత్సవం



తిరుపతి ప్రజాపాలన ప్రతినిధి : తిరుపతిలో రాజ్యాంగ పీఠిక ఆమోద దినోత్సవం సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ ప్రెసిడెంట్, అంబేద్కర్ టివి డైరెక్టర్ డాక్టర్ పరమశివన్ మరియు సభ్యులు బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ పరమశివం మాట్లాడుతూ రాజ్యాంగం అనగా ప్రభుత్వం యొక్క విధానము రాజ్యాంగంలో చట్టాలు, ప్రభుత్వాలు నడుచుకునే విధానాలు, సూత్రాలు రాజ్యాంగపరమైన విధులు, విధానాలు పొందుపరచబడి ఉంటాయి. ప్రతి దేశానికి ప్రభుత్వమనేది సర్వసాధారణం. ప్రభుత్వానికి రాజ్యాంగం అనునది అతి ముఖ్యమైనది. ప్రభుత్వము అనునది శరీరమైతే రాజ్యాంగం అనునది ఆత్మ లాంటిది . ప్రభుత్వాలకు దిశా నిర్దేశాలు చూపించేదే ఈ రాజ్యాంగము. ఈ రోజు భారతదేశం సురక్షితంగా పరిపాలన జరుపుకుంటుంది అంటే ముఖ్యమైన, ప్రపంచములోనే అతి పెద్ద రాజ్యాంగాన్ని రచించి భారత ప్రభుత్వానికి అందజేసిన మహోన్నత వ్యక్తి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కె నాగేశ్వరరావు,జె కమలేశ్వఖ,ఎస్ మునిరత్నం, పి కృష్ణ మూర్తి ,కె మురళి, ఇంద్రముని తదితరులు పాల్గొన్నారు.

## రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని విద్యుత్ బిల్లు ను ఉపసంహరించాలని సామూహిక నిరసన



నందిగామ నవంబర్ 26 ప్రజా పాలన ప్రతినిధి:స్థానిక గాంధీ సెంటర్ లో రైతు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఢిల్లీలో రైతుల చేస్తున్న పోరాటం సంవత్సరం అయిన సందర్భంగా గాంధీ సెంటర్లో సామూహిక నిరసన కా ర్యక్రమం చేయడం జరిగినది.రైతు వ్యతిరేక చట్టాల ను రద్దు చేయాలని. విద్యుత్ బిల్లు ను ఉపసంహరిం చాలని. గిట్టుబాటు ధర చట్టం చేయాలని. డిమాండ్ చేస్తూ 540 రైతు సంఘాల దేశవ్యాప్తంగా చేస్తున్నఆం దోళన ఏడాదిగా సాగుతుంది. బిజెపి ప్రభుత్వం దేశా నికి అన్నం పెట్టే రైతు వ్యవసాయానికి ఆదాయాన్ని కార్పొరేట్లకు కట్టబెట్టడానికి పూనుకుంది ఇది రైతాం గానికి కాకుండా దేశ ప్రజానీకానికి మొత్తానికి నష్టదా యకం అందుకే అన్ని వర్గాల ప్రజలు రైతు ఉద్యమా నికి మద్దతుగా నిలిచారు. ఈ కార్యక్రమంలో కౌలు రై తు సంఘం జిల్లా కార్యదర్శి చనుమోలు సైదులు, రై తు సంఘం నందిగామ నియోజకవర్గ కార్యదర్శి చం దూరు సుబ్బారావు, సిఐటియు నందిగామ కా ర్యద ర్శి కే గోపాల్, ఈ కార్యక్రమాన్ని మద్దతుగా జర్న లిస్టు ఘంటా విజయ్ కుమార్, కన్నెగంటి సజ్జన్రావు, వడ్డెల్లి సాంబశివరావు, తదితరులు పాల్గొన్నారు.

## భారత రాజ్యంగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన గ్రామ పంచాయతీ సర్పంచ్ వేల్పుల పద్మకుమారి

పెనుగంచిప్రోలునవంబర్26ప్రజాపాలనప్రతినిధి:పెనుగంచిప్రోలు గ్రామ పంచాయతీ కార్యాలయంలో భా రత రాజ్యాంగ దినోత్సవం ను ఘనంగా సర్పంచ్ వే ల్పుల పద్మ కుమారి అధ్యక్షతన



నిర్వహించారుఈ సందర్భంగా సర్పంచ్ వేల్పుల పద్మ కుమారి మాట్లా డుతూ ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం మనది, దేశం మొత్తాన్ని ఒక తాటిపై నడిపించే రాజ్యా గం మనది అని,భారత దేశంలో పుట్టడం మనపూర్వ జన్మ సుకృతం అని చెప్పారు. ఈ కార్యక్రమములో సీ నియర్ నాయకులు గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ వే ల్పుల రవికుమార్, పంచాయతీ సెక్రటరీ నరసింహారా వు పంచాయతీ కార్యదర్శి ఆశాలత, వేదాద్రి పంచా యితీ సెక్రటరీ బాణావతు జగ్గయ్య సచివాలయ సి బ్బంది,పంచాయతీ సిబ్బంది వలంటీర్లు ప్రజలు తది తరులు పాల్గొన్నారు

## వైస్ ఎంపీపీ బండి మల్లికార్జున రావు అధ్యక్షతన ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు



కంచికచర్ల నవంబర్ 26(ప్రజాపాలనప్రతినిధి) స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో వైస్ ఎంపీపీ బండి మల్లికార్జున రావు అధ్యక్షతన భారత రాజ్యాంగ దినో త్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలాలువేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువు రు నాయకులు మాట్లాడుతూ భారత రాజ్యాంగం మహోన్నతమైనదని, భారతదేశం ప్రజాస్వామ్య , లౌకిక దేశంగా నేడు వర్థిల్లుతూ ఉందంటే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కృషి అన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగ న్ మోహన్ రెడ్డి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశ యాలకు అనుగుణంగా రాజ్యాంగ స్ఫూర్తి తో పరిపా లనా కొనసాగిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి బండి మల్లికార్జున రావు, మార్కెటింగ్ యార్డ్ చైర్మన్ శ్రీమతి మార్తా రజిని ఎంపిటిసి సభ్యు లు మాడుగుల మధు నన్నపనేని నరశింహరావు వైసి పి నాయకులు వేల్పుల రమేష్ మార్తా శ్రీనివాసరావు చింతా రవీంద్రనాధ్, బుడ్డి సత్యానారయణ కర్ల రామ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సిపియస్ ఉద్యోగుల రాష్ట్ర సభను జయప్రదం చేయా లని పిలుపు




నందిగామ నవంబర్ 26 ప్రజాపాలన ప్రతినిధి:ఏపీ సిపిఎస్ ఏ తలపెట్టిన సింహగర్జన మహాసభకు జాక్టో చైర్మన్ గడ్డం నారాయణ రావు తమ సంపూర్ణ మద్ద తు తెలియజేసినారు.రాష్ట్రంలోని రెండు లక్షల సి.పి .ఎస్ ఉద్యోగులు మీ హామీ మా హక్కు అనే ని నాదం తో వెంటనే సిపిఎస్ ను రద్దు చేయాలని డిమాండ్ చే స్తూ డిసెంబర్ పదో తారీకు శాతవాహన కా లేజ్ గ్రౌండ్ నందు విజయవాడలో నిర్వహిస్తున్న సిపియస్ ఉద్యో గుల రాష్ట్ర సభను జయప్రదం చేయాలని పిలుపుని చ్చారు. ఈ సందర్భంగా ఏపీ సిపిఎస్ ఈ ఏ కృష్ణాజి ల్లా సహా అధ్యక్షులు శ్యాం బాబు మాట్లాడుతూ ప్ర భుత్వం తక్షణమే సి పీ ఎస్ విధానాన్ని రద్దు పర్చాల ని ఉద్యోగులకు రావలసిన డీ ఏ బకాయిలను మరి యు పి ఆర్ సి ని ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాం డ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపీ సిపిఎస్ ఈ ఏ కృష్ణాజిల్లా అధ్యక్షుడు రాంప్రసాద్ మరియు, తి రువూరు నాయకులు కుంభ గిరి రాంబాబు మరియు రాష్ట్ర కౌన్సిలర్ మహమ్మద్ హుస్సేన్ జిల్లా నాయకు లు గరిమీడి మొగిలి శ్వరరావు జిల్లా ఉపాధ్యక్షులు వెంకటరామయ్య ,నందిగామ సిపిఎస్ మండల అధ్య క్షులు పర్వతం వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నా రు. ఈ సందర్భంగా పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.

## ధాన్యం తడవకుండా టర్పాలిన్ పట్టాలు అందుబాటులో ఉంచుకోవాలి: వ్యవసాయ అధికారి రెంటపల్లి సురేష్



కంచికచర్ల నవంబర్ 26(ప్రజాపాలనప్రతినిధి)అల్ప పీడన ప్రభావం తో రానున్న 4 రోజులు వానలు కురిసే అవకాశం వుందని వాతావరణ శాఖ చెప్తున్న కారణం గా రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని మండల వ్యవసాయ అధికారి రెంటపల్లి సురేష్ తెలిపారు వరి కోత కోసిన వారు ధాన్యం తడవకుండా టర్పాలిన్ ప ట్టాలు అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. అ త్యవసరంగా ఎవరైనా కోత కోసినట్లయితేసమీపంలో వున్న రైతు భరోసా కేంద్రంలో ధాన్యం కొనుగోలు కేం ద్రాలను సంప్రదించాలని తెలిపారు. కోత కోయాల్సిన వారు వాయిదా వేసుకోవడం మంచిది అని తెలిపా రు.. పొలంలో నీరు బయటికి పోవడానికి ఏర్పాట్లు చే సుకోవాలని తెలిపారుశెనగ రైతులు పొలం లో నీరు నిలవకుండా జాగ్రత్తలు తీసుకోవాలి అని సూచిం చా రుప్రతి గ్రామం లో రైతు భరోసా కేంద్రంలో గ్రామ వ్యవ సాయ సహాయకులు క్షేత్ర స్థాయిలో అందుబాటులో వున్నారని, నిబంధనల అనుసరించి ఎక్కడైనా పంట లు దెబ్బ తిన్నట్లయితే తప్పకుండా అంచనా వేసి రి పోర్టును పైఅధికారులకు పంపుతామని తెలిపారుప్ర తి రైతు భరోసా కేంద్రములో ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉన్నాయి అన్నారు ఈక్రాప్ నమోదు చేసుకున్న ప్రతి రైతు వేలిముద్ర లేదా ఓటీపీ ద్వా రాఈకే వైసీ చేయించుకోవాలని తెలిపారు..

## జగనన్న సంక్షేమ పథకాలే గ్రామ అభివృద్ధికి సోపానాలు



గన్నవరం, ప్రజాపాలన ప్రతినిధి నవంబర్ 26: ఉంగుటూరు మండలం తేలప్రోలు గ్రామంలో జగనన్న స్వచ్ఛ సంకల్పం కార్యక్రమంలో భాగంగా గ్రామ ప్రజాప్రతినిధులు ,అధికారులు ఉపసర్పంచ్ అదినారాయణ రెడ్డి , ఈవోపిఆర్డీ విజయకుమార్ , వీఆర్వో సునీల్ గ్రామ సచివాలయం లోని అన్ని విభాగాల ఉద్యోగులు, వాలంటీర్లు కలిసి ఇంటింటికి వెళ్లి సమస్యలు , సంక్షేమ పథకాలు అందరికి అందుతున్నాయ లేదా అని గ్రామ ప్రజలను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అములు చేస్తున్న నవరత్నాలు సంక్షేమ పథకాలు , ఫీంఛన్లు పెంపు జగనన్న సంపూర్ణ గృహ హక్కు పథకం( ఓటీఎస్ ), చేయూత ,అసరా,ఉన్నతి, అమ్మ ఓడి , పేదలందరికి ఇళ్ళు,రైతు భరోసా , పంటల భీమా , వసతి దీవెన , విద్యా దీవెన ,చేదోడు , తోడు , కాపునేస్తం , ఈబీసి నేస్తం , ఆరోగ్య శ్రీ , వాహన మిత్ర పథకాలు ఇంటింటికి వెళ్తున్నాయా లేదా అని అదినారాయణ రెడ్డి అరా తీశారు. కోవీడ్ వ్యాక్సిన్లు , ఆరోగ్య సమస్యలు అడిగి తెలుసుకున్నారు.డ్రైయినేజీ సమస్యలు , ఫీంఛన్లు కోసం గ్రామ ప్రజలు మా దృష్టికి తీసుకువచ్చారని, వాటిని త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తామని ఉపసర్పంచ్ అదినారాయణ తెలిపారు. సంక్షేమ పథకాలను అందరూ తప్పకుండా వినియోగించుకోవాలని ఏమైనా సందేహాలు ఉంటే స్వయంగా సంప్రదించాలని ఈవోపిఆర్డీ విజయకుమార్ అన్నారు. సీఎం జగన్మోహన్ రెడ్డి అదేశాల ప్రకారం ప్రతి నెల ఆఖరివారం ఒక రోజు జగనన్న స్వచ్ఛ సంకల్పం పేరుతో ఇంటింటికి కార్యక్రమం నిర్వహిస్తామని వీఆర్వో సునీల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ వింత అదినారాయణ రెడ్డి , ఈవోపిఆర్డీ వి.విజయకుమార్ , వీఆర్వో లు సునీల్, ఉస్మాన్ పి.పద్మ సెక్రటరీ గ్రేడ్ 5, పాలక వర్గ సభ్యులు పిచ్చిరెడ్డి , ఇంజనీరింగ్ అసిస్టెంట్లు నీలిమా,మోబీనా, సచివాలయం %ఉ% పంచాయతీ సిబ్బంది , వాలంటీర్లు పలువురు పాల్గొన్నారు.

# పారిశుధ్య కార్మికుల నియామకానికి ఒక నిర్దిష్ట విధానం ఉంది: మంత్రి పేర్ని నాని



మచిలీపట్నం ప్రజాపాలన ప్రతినిధి : నవంబర్ 26 , 2021 ,వివిధ డివిజన్లలో జనాభా నిష్పత్తి ప్రకారం పారిశుధ్య కార్మికుల అవసరతను బట్టి , పట్టణ బడ్జెట్ ను దృష్టిలో ఉంచుకొని కౌన్సిల్లో తీర్మానం, మెజారిటీ సభ్యుల ఆమోదం పొందిన తర్వాత మాత్రమే పారిశుధ్య కార్మికులను నియమిస్తారని రాష్ట్ర రవాణా, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పేర్ని వెంకట్రామయ్య ( నాని ) తెలిపారు. శుక్రవారం ఉదయం 7 గంటల సమయంలో ఆయన శాసనసభ సమావేశాలకు హాజరయ్యేందుకు హడావిడిగా ప్రయాణమవుతూ, ఆ సమయంలో సైతం తన కార్యాలయం వద్దకు వివిధ సమస్యల పరిష్కారం కోరుతూ పలు ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలను నేరుగా కలుసుకొని వారి ఇబ్బందులను అడిగి తెలుసుకొన్నారు. తొలుత భాను అనే మహిళ మంత్రిని కలిసి తన కష్టాలు చెప్పుకొంది. తాను ఎం ఏ , బి ఇడి చదివేనని తన భర్త చిన్న చిన్న రిపేర్ పనులు చేస్తారని ఇద్దరు పిల్లలతో కుటుంబ పోషణ ఎంతో దుర్భరమై ఆర్థిక ఇబ్బందులతో సతమవుతున్నానని తనకు మచిలీపట్నం కార్పొరేషన్లో ఒక స్వీపర్ ఉద్యోగం ఇప్పించాలని వేడుకొంది. 50 వ డివిజన్ కు చెందిన వడ్డాది సుజాత అనే మహిళ తాను మునిసిపాలిటీల్లో కాంట్రాక్టు స్వీపర్ గా 20 ఏళ్ళ నుంచి పని చేస్తున్నానని గత కొద్దికాలంగా తనకు ఆరోగ్యం బాగుండటం లేదని తనకు బదులుగా తన కుమారుడిని ఇదే పనిలో నియమించాలని మంత్రిని ఆమె అభ్యర్థించారు. మచిలీపట్నం మండలం తుమ్మలచెరువు గ్రామానికి చెందిన అర్జా యోగేశ్వరరావు మంత్రి పేర్ని నానిను కలిసి తన ఇబ్బంది చెప్పుకొన్నారు. ఫీజు మొత్తం చెల్లిస్తే తప్ప మీ బాబుకు టీ సి ఇవ్వం అని కెకెఆర్ గౌతమ్ స్కూల్ యాజమాన్యం చెబుతుందని దీంతో తన కుమారుడిని చిన్నాపురం కేరళ పబ్లిక్ పాఠశాలలో 8 వ తరగతిలో చేర్పించడానికి వీలు లేకుండా పోయిందని మీరే ఏదైనా పరిష్కారం చూపాలని అడిగారు. స్థానిక గొడుగుపేటకు చెందిన వెంపరాల గీత నాగలక్ష్మి అనే మహిళ మంత్రిని కలిసి తన సమస్య వివరించింది. తాను పమిడిముక్కల మండలంలోని ఒక పాఠశాలలో క్రాఫ్ట్ టీచర్ గా గత 7 సంవత్సరాలుగా పని చేస్తున్నానని , ఇటీవల తన స్కూటీ నుంచి కింద పడిపోయానని దాంతో మెడ ఎముక విరిగిందని దాంతో నిత్యం అక్కడకు వెళ్లి రావడం ఎంతో ఇబ్బందిగా ఉందని, గూడూరు హైస్కూల్ లో ఇటీవల క్రాఫ్ట్ టీచర్ ఖాళీ ఏర్పడిందని అన్నాను అక్కడకు బదిలీ చేయాలని విన్నవించింది. స్థానిక చిలకలపూడి చెందిన జాఫల్ ఉన్నీసా అనే మహిళ తనకు ఆరోగ్యం సరిగా లేదని దయతో మీరు హెల్త్ కార్డు మంజూరు చేయించాల్సిందిగా మంత్రి పేర్ని నానిను అడిగారు

## ఎమ్మెల్యే గ్రంధి చొరవతో రూ. 60కే కిలో టమోటా



భీమవరం, నవంబర్ 26 (ప్రజాపాలన ప్రతినిధి) :ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా కూరగాయల పంటలు దెబ్బతినడంతో రాష్ట్ర వ్యాప్తంగా కిలో టమోటా ధర రూ.120 చేరుకుంది. ప్రజలకు టమోటా ధరలు అందుబాటులో లేకపోవడంతో శాసనసభ్యులు గ్రంధి శ్రీనివాస్ గురువారం రాత్రి అమరావతినుండి ఫోన్లో భీమవరంకు సంబంధించిన టోకు వ్యాపారులతో ప్రస్తుత ధరలపై చర్చించారు. నియోజకవర్గ ప్రజలకు టమోటా ధరలను అందుబాటులోకి తీసుకురావాలని ఆయన వ్యాపారులను కోరారు. భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలను ఆదుకోవడానికి ముందుకురావాలని ఆయన వ్యాపారులకు సూచించారు. ఈ నేపథ్యంలో శుక్రవారం నుండి నియోజకవర్గంలోని ప్రతి రిటైల్ కూరగాయల వ్యాపారుల దుకాణాల్లో కిలో టమోటా 60 రూపాయలకే విక్రయించే విధంగా టోకు వ్యాపారస్తులు ముందుకు వచ్చారు. దీనిపై పట్టణానికి చెందిన ప్రముఖ టోకు వ్యాపారి నూకల కనకారావు విలేకరులతో మాట్లాడుతూ శాసనసభ్యులు గ్రంధి శ్రీనివాస్ ఆదేశాల మేరకు శుక్ర, శని వారాలలో రెండు రోజులపాటు నియోజకవర్గంలో ప్రతి రిటైల్ దుకాణంలోనూ కిలో టమోటా 60 రూపాయలకు విక్రయించేలా నిర్ణయం తీసుకోవడం జరిగిందని ప్రజలు ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రాష్ట్రంలోనే ఎక్కడా లేనివిధంగా భీమవరం నియోజకవర్గంలో టమోటా ధర ప్రజలకు అందుబాటులోకి రావడంతో శాసనసభ్యునికి ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రతి ఒక్కరు తడిపోడి చేత్తను వేరవేరుగా అందిచాలి - మున్సిపల్ మాజీ ప్రతి పక్షనేత చోరగుడి



గుడివాడ : ప్రతి ఒక్కరు శానిటేషన్ మేరుగుదలకు కృషి చేసి తడి, పోడి చేత్తలను వేరు వేరు చేసి అందిచలని మున్సిపల్ మాజీ ప్రతిపక్షనేత చోరగుడి రవికాంత్ అన్నారు. శుక్రవారం స్థానిక సత్యనారయణపురంలోని బొగ్గు బజార్లో స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్లో భాగంగా మొదటి విడతగా వార్డులో 3000 వేల డస్టబిన్స్‌ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్, మెప్మా, సోషల్ వెల్ఫేర్‌సెక్రటరీలు, వాలంట్రీలు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగమే భారత దేశానికి దిక్సూచి: ఏపీ గిరిజన సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు బి. శ్రీను నాయక్




చిలకలూరిపేట:(ప్రజాపాలన ప్రతినిధి) భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగమే భారతదేశానికి దిక్సూచి లాంటిదని ఏపీ గిరిజన సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు బి.శ్రీను నాయక్ అన్నారు. శుక్రవారం గిరిజన సంఘం ప్రాంతీయ కార్యాలయంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య వ్యవస్థకి మూల స్తంభమైన రాజ్యాంగం పార్లమెంట్లో ఆమోదం పొంది నేటికి 72 ఏళ్ళు నిండాయని, ఈరోజు రాజ్యాంగ దినోత్సవం జరుపుకోవడం చాలా గర్వకారణమని నాయకులు కొనియాడారు. రాజ్యాంగం ప్రకారం సామాన్యుడే ప్రభువైనప్పుడు ప్రజలకి రాజ్యాంగంలోని సకల యంత్రాంగమూ సేవకులే, చట్టాల్ని ప్రజల తరుపున ప్రతినిధులను తయారు చేస్తున్నప్పుడు వాటిని అమలు చేయవలసిన అధికార యంత్రాంగం ప్రజల హక్కులను హరిస్తున్నారని నాయకులు తెలిపారు. స్వతంత్ర న్యాయ వ్యవస్థ ప్రజల గొంతుగా రాజ్యాంగం ఉండాలి అని చెబుతుంటే అటువంటి గొంతుకలను ప్రస్తుత పాలకులు నొక్కి వేస్తున్నారన్నారు. రాజకీయ వ్యవస్థలో బడుగు బలహీన వర్గాల హక్కులను కాపాడవలసిన వారు .... వారి స్వార్థపూరితమైన కుట్ర ఆలోచనలతో సామాన్య ప్రజలకు న్యాయం జరగడం లేదన్నారు. కుల ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించాల్సిన ప్రభుత్వాలు వాటిని తుంగలో తొక్కేశారన్నారు. రాజ్యాంగ ఉండబట్టే అతి కొద్దిమందికి రిజర్వేషన్ ఫలాలు అందుతున్నాయని నాయకులు పేర్కొన్నారు. అంబేద్కర్ రాజ్యాంగం రచించటం వలన కొన్ని వ్యవస్థలు సక్రమంగా పని చేస్తున్నాయని, లేకపోతే భారతదేశం అంధకార వ్యవస్థలో ఉండేదని నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ గిరిజన సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు బి.శ్రీను నాయక్ ఏపీ గిరిజన సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంభ నాగేశ్వరరావు, గిరిజన సంఘం నాయకుడు రమావతు రాములు నాయక్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం నియోజవర్గ అధ్యక్షులు మాదాసు పృథ్వీ సాయి, జాతీయ బీసీ సంక్షేమ సంఘం నాయకులు కొండ్రముట్ల నాగేశ్వరరావు, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు పల్లె పోగు చంటి,నాయకులు కారసాల నాగయ్య, మాదిగ చర్మకారులు, డప్పు కళాకారుల సంఘం అధ్యక్షులు సలికి నేడి నాగరాజు, తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## ఈనెల 28న చిత్రకారులకు సన్మానం

**కోనసీమ కళాపీఠం అధ్యక్షులు ఉండ్రు ఆశీర్వాదం వెల్లడి**

అమలాపురం, ప్రజాపాలన ప్రతినిధి : బుద్ధ పౌర్ణమి సందర్భంగా నిర్వహించిన ఆర్ట్ క్యాంప్ లో పాల్గొని పెయింటింగ్ వేసిన చిత్రకారులను ఈనెల 28వ తేదీన సత్కరించనున్నట్లు కోనసీమ కళాపీఠం చిత్ర,సాహిత్య సంస్థ అధ్యక్షులు ఉండ్రు ఆశీర్వాదం తెలిపారు. ఈనెల 28 వ తేదీన అమలాపురం ఎస్.కె.బి.ఆర్ కాలేజ్ పక్కన ఉన్న లయన్స్ క్లబ్ నందు ఉదయం ఆర్ట్ ఎగ్జిబిషన్ ను ఏర్పాటు చేశామని, మధ్యాహ్నం రెండు గంటలకు చిత్రకారులకు సన్మాన ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు చెప్పారు.. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా హైదరాబాద్ కు చెందిన ప్రముఖ పాత్రికేయులు ఎం.సతీష్ చంద్ర, ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దృశ్య కళల అకాడమీ చైర్మన్ కుడిపూడి సత్య శైలజ భరత్ పాల్గొంటారని ఆశీర్వాదం చెప్పారు.

## మండలంలో ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయండి - ఎపిటిఎఫ్ జిల్లా కార్యదర్శి బేతళ



గుడివాడ : మండలంలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని, కనీసం తాత్కలికంగా విద్యవాలంటీర్లను నియమించాలని ఎపిటిఎఫ్ జిల్లా కార్యదర్శి బేతళ రజేంద్రప్రసాద్ కోరారు. శుక్రవారం పట్టణ, మండలలోని పాఠశాలలో సంఘ సభ్యత్వ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు గుడివాడ మండలంలోని అనేక పాఠశాలలో ఉపాధ్యాయులు అదనపు భాద్యతలతో సతమతమౌతున్నట్లు తెలిపారు. విద్యుర్థుల సంఖ్య పెరిగినప్పటికి ఉపాధ్యాయులను పెంచడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు టి.రంగయ్య, టి.వేణు, జాన్సన్‌బాబు, కిషోర్, శ్రీనివాసరావు తదితరులు పాల్గోన్నారు.

## డివిజన్‌లో నూతనంగా 03 కేసులు నమోదు: ఆర్‌డివో శ్రీనుకుమార్



గుడివాడ : గుడివాడ డివిజన్‌లో 03 కేసులు నమోదు అయినట్లు ఆర్‌డివో జి.శ్రీనుకుమార్ తెలిపారు. శుక్రవారం స్థానిక డివిజనల్ రెవెన్యూ కార్యాలయంలో అయన విలేకర్లతో మాట్లాడుతూ గుడివాడ డివిజన్‌లో కరోనా కేసులు 03 కేసులు నమోదు అయినట్లు తెలిపారు. గుడివాడటౌన్‌లో 01, పామర్రు 01, ముదినేపల్లిలో 01 కేసులు నమోదు అయినట్లు తెలిపారు.

## ముున్సిపల్ కార్యాలయంలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు




నరసాపురం, నవంబర్ 26 (ప్రజాపాలన ప్రతినిధి) : శుక్రవారం భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా స్థానిక మున్సిపల్ కార్యాలయంలో రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ పి.ఎం.సత్యవేణి పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి సంవత్సరం నవంబర్ 26వ తేదీన భారత రాజ్యాంగ దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని దీనినే సంవిధాన్ దివస్ అని కూడా అంటారని ఇదే రోజును జాతీయ చట్ట దినోత్సవంగా కూడా జరుపుకుంటారని తెలిపారు. 1949 నవంబర్ 26న భారతదేశం రాజ్యాంగాన్ని దత్తత చేసుకుందని అంటే భారత అసెంబ్లీ రాజ్యాంగాన్ని స్వీకరించిందని 1950 జనవరి 26 నుండి భారత్‌లో రాజ్యాంగం అమల్లోకి వచ్చింది అన్నారు. రాజ్యాంగాన్ని మనం ఆమోదించుకుని ఈరోజుకు 72 ఏళ్లు పూర్తవుతోందని బ్రిటిష్ పాలకుల కబంధ హస్తాలనుంచి మనం బయటపడింది ఆగస్టు 15, 1947 కానీ మనల్ని మనం పాలించుకునేందుకు ఒక విధానం లేదని ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యం దేశంగా ఒకలిఖిత రాజ్యాంగం కలిగిఉన్న దేశంగా భారత్ గుర్తింపు పొందింది ఆతర్వాతేనని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ శిరిగినీడి శివాజీ, ఆర్ఐ నానాజీ, టీపీఓ బాలాజీ, జేఏఓ. కే. శ్రీనివాసరావు, ఎం. చిన్నరావు, జి. అరుణకుమారి, ఏఎస్ఓ సత్యనారాయణ, పిఎస్ఆర్ .మూర్తి, భాస్కర్ మరియు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మహత్మ జ్యోతిరావు, సావిత్రిబాయి పూలే చిత్రపటాన్ని తాహశీల్దార్‌కు అందజేసిన రెవెన్యూ సర్వీస్ ఎసీ,ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్



గుడివాడ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెవెన్యూ సర్వీస్ ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు చాట్ల అజయ్‌కుమార్ అధ్వర్యంలో శుక్రవారం మహాత్మ జ్యోతిరావు, సావిత్రిబాయి పూలేల చిత్రా పటాని గుడివాడ తాహశీల్ధార్ మాదాసు శ్రీనివాస్‌రావుకి అందజేశారు. ఈ సందర్బంగా అజయ్ మాట్లాడుతూ భారతదేశ మొట్టమొదటి గురువులు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి రాష్ట్ర పితాగా పేరొందిన నిజమైన మహాత్ములు మహాత్మ జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే చిత్రపటాన్ని గుడివాడ తాసిల్దార్ ,గుడివాడ రెవిన్యూ డివిజనల్ అధికారి కార్యాలయ లో ఇవ్వడం జరిగిందన్నారు. ఇలాంటి మహనీయుల జయంతులు వర్ధంతులు ప్రతి ఒక్కరు జరుపుకుని స్మరించుకోలన్నారు.

## వామపక్షల అధ్వర్యంలో సత్యగ్రహ దీక్ష: వామపక్షనాయకలు



గుడివాడ : వామపక్ష పార్టీలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో శక్రవారం స్థానిక ఆర్.డివో కార్యాలయం ఎదురుగా సత్యాగ్రహ దీక్షను నిర్వహించారు. ఈ సందర్బంగా వామపక్ష నాయకులు గుడపాటి ప్రకాష్‌బాబు, ఆర్.సి.పి రెడ్డిలు మాట్లాడుతూ కనీస మద్దతు ధర చట్టబద్ధం చెయ్యాలన్నారు. చనిపోయిన 700మంది రైతు కుటుంబాలను ఆదుకోవాలన్నారు. కేంద్ర మంత్రి అజయ్ మిశ్రాను మంత్రివర్గం నుండి వేంటనే బర్తరఫ్ చెయ్యాలని, విద్యుత్ ప్రవేటీకారణ బిల్లు నిలుపుదల చేయలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం రైతులకు వ్యతిరేకంగా ప్రవేశపెట్టిన మూడు నల్ల చట్టాలను పార్లమెంట్ల్ ఉపసంహరించుకోవాలన్నారు రైతులు నిర్వహించిన దీక్ష 2వ సంవత్సరం పూర్తయిన సందర్భంగా ఈదీక్షలను చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి చల్లగుళ్ళ సుబ్రహ్మణ్యేశ్వరరావు, సిఐటియు పట్టణ కార్యదర్శి టి.లక్ష్మణరావు, యేషయ్య, వెంకన్న, ఐద్వా కార్యదర్శి రజిని, హర్షత్‌తునీసా, తదితరులు పాల్గొన్నారు.

## అంసెబ్లీ సమావేశాలలో అధికార పార్టీ మంత్రులు, ఎమ్మెల్యేలు విచక్షణ రహితంగా మాట్లాడం సిగ్గుచేటు - జనసేన నాయకులు బూరగడ్డ శ్రీకాంత్



గుడివాడ : ప్రజా సమస్యలపై చర్చించి వాటి పరిష్కరానికి నిర్వహించే అసెంబ్లీ సమావేశలలో అధికార పార్టీకి చెందిన మంత్రులు, ఎమ్యేల్యే విచక్షణ రహితంగాను మహిళలను కించపరచే విధంగా మాట్లాడడం ఎపి రాజకీయం ప్రారంభమైన నాటి నుండి ఎప్పుడు చూడలేదని జనసేన గుడివాడ ఇన్‌చార్జి బూరగడ్డ శ్రీకాంత్ అవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం స్థానిక నెహ్రూచౌక్ సెంటర్‌లోని జనసేన కార్యయలంలో ఏర్పాటు చేసిన విలేకర్లు సమావేశంలో అయన మాట్లాడుతూ గతంలో గుడివాడ అంటే ఎంతో మందికి గౌరం ఉండేదన్నారు. నేడు గుడివాడ అంటే బూతుల మంత్రి నియోజకవర్గమాని ప్రజలు అంటుంటే ఎంతో భాదకరంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహనరెడ్డిని ఎవరైన విమర్శిస్తే చాలు మంత్రి కొడాలి ప్రెస్‌మీట్ పెట్టి బూత్‌లు తిట్టడం అనవాయితీగా అయిందన్నారు. గుడివాడలో చూస్తే అయిన మంత్రి అయిన తర్వత ఒక్క అభివృద్ధి చేయలేదన్నారు. పట్టణంలో రోడ్లు పరిస్థితి చూస్తే మంత్రిగారు ఎవిధంగా అభివృద్ధి చేశారో తెలుసుందన్నారు. వార్డులో ప్రజా ప్రతినిధులు లేక పనులు ఎక్కడ, అక్కడే నిలిచిపోతే పట్టించుకోకుండా వాడు ఇడు అంటూ మాట్లాడే మంత్రి కొడాలి గుడివాడలో ఎందుకు మున్సిపల్ ఎన్నికలు నిర్వహించడం లేదో చేప్పాలన్నారు. ఇప్పటైన గుడివాడ అభివృద్ధిపై మంత్రి దుష్టి పెట్టాలని, లేని పక్షంలో గుడివాడ ప్రజలు నిన్ను తిరస్కరించే రోజులు దగ్గర పడ్డయాని గుర్తు పెట్టుకోవలని చూచించారు. తోలుత డా॥బి.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్ళు అర్పించారు. ఈ సమావేశంలో నాయకులు కొదమల గంగాధర్, ఇంటూరి గజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవ వేడుకలు



గుడివాడ, ప్రజా పాలన .ప్రతినిధి: నవంబర్ .26 :భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవం సందర్భంగా స్థానిక శరత్ వైఎస్ ఆర్ సి పి కార్యాలయము నందు రాజ్యాంగ ఆమోద దినోత్సవం జరిగినది ఈ కార్యక్రమంలో రాష్ట్ర ట్రేడ్ యూనియన్ కార్యదర్శి తులిమిల్లి యేసయ్య .జిల్లా వైఎస్ ఆర్ సి పి కార్య దర్శి వెంపటి సైమన్ . గుడివాడ రూరల్ అధ్యక్షులు మట్ట జాన్ విక్టర్. మామిళ్ల ఎలీషా .ఆంజనేయ ప్రసాద్ చుండూరు శేఖర్ .ఖండవల్లి రవి .తోట రాజేష్. వైయస్సార్ సిపి పార్టీ శ్రేణులు పాల్గొని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారికి ఘనంగా నివాళులు అర్పించారు ఈసందర్భంగా రాజ్యాంగము యొక్క ఔన్నత్యాన్ని కొనియాడారు. సామాన్య ప్రజలను సైతం దేశ అధ్యక్షునిగా చేయగలిగినది మా రాజ్యాంగము విశిష్టత అని కొనియాడారు.

## జిల్లాస్థాయి వెయిట్ లిఫ్టింగ్‌లో 16 మంది ఎన్‌టిఆర్ స్టేడియం క్రీడాకారులు పతకలు



గుడివాడ : ఇటివల విజయవాడలో జరిగిన జిల్లాస్థాయి వెయిట్‌లిఫ్టంగ్‌లో బెస్ట్‌లిఫ్టర్‌గా ఎన్.టి.ఆర్ స్టేడియం కీడాకారుడు కుమార్‌రాజా ఎన్నికతో పాటు బండారు విష్ణువర్ధన్, డి.దయాసాగర 250కేజీల బరువునేత్తి బంగారు పతకలు సాధించడం అభినందనీయమాని స్టేడియం కమిటి వైస్ చైర్మన్ పాలేటి శివసుబ్రహ్మణ్యేశ్వేరావు(చంటి), సంయుక్తా కార్యదర్శి పర్వతనేని ఆనంద్‌లు అన్నారు. శుక్రవారం స్థానిక ఎన్.టి.ఆర్ స్డేడియంలో జిల్లాస్థాయిలో వెయిట్‌లిఫ్టింగ్‌లో వివిధ బరువు విభాగలలో విజయం సాధించిన కుమార్‌రాజా, ధనుష్, వివేక్, నాగరాజు, కరీముల్లా, మణిదీప్, సాయితేజ, చాణక్య, రోహిత్‌వర్మ, రామకృష్ణ, వీరనాగఅను, స్ఫూర్తి, సుభాషిణి, సుకన్యలను అభినందిచారు. ఈ సందర్బంగా చంటి, ఆనంద్‌లు మాట్లాడుతూ స్టేడియంలో కోచ్ మారెళ్ల వెంకటేశ్వరావు, అసిస్టెంట్‌కోచ్ ఉషాకుమారి శిక్షణలో వెయిట్‌లిఫ్టింగ్‌లో బంగారు, వెండి, కాంస్య పతకాలు సాధించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కమిటి సభ్యులు ప్రసాద్, మేనేజర్ సత్యనారాయణ, పాల్గొన్నారు.

# డిమాండ్ కు తగ్గట్టుగానే థమన్ రెమ్యూనరేషన్ పెంచేశారా..?



ప్రస్తుతం టాలీవుడ్ లో టాప్ మ్యూజిక్ డైరెక్టర్ ఎవరంటే ఠక్కున గుర్తొచ్చే పేరు ఎస్ఎస్ థమన్. గత రెండేళ్లుగా సూపర్ ఫార్మ్ లో ఉన్న తమన్.. ట్రెండీ మ్యూజిక్ తో శ్రోతలకు మెస్మరైజ్ చేస్తున్నారు. ఈ క్రమంలో వరుస బ్లాక్ బస్టర్ ఆల్బమ్స్ అందిస్తూ దూసుకుపోతున్నారు. పాటలే కాకుండా అద్భుతమైన బ్యాగ్రౌండ్ స్కోర్ ఇస్తారనే పేరు తెచ్చుకున్నారు.కేవలం థమన్ వల్లనే హిట్ అయిన సినిమాలు చాలా ఉన్నాయి. అందుకే స్టార్ హీరోలు – దర్శకులకు ఫస్ట్ ఛాయిస్ గా మారిపోయారు. ప్రస్తుతం థమన్ చేతిలో డజనుకు పైగా సినిమాలు ఉన్నాయంటేనే అతను ఎంత బిజీగా ఉన్నారో అర్థం చేసుకోవచ్చు. ఇప్పుడు థమన్ వర్క్ చేసే పెద్ద సినిమా ఆడియో రైట్స్ దాదాపు 5 కోట్లు పలుకుతున్నాయంటేనే అతని సంగీతానికి ఎంత డిమాండ్ ఉందో తెలుస్తుంది.దీనికి తగ్గట్లుగానే థమన్ ఇప్పుడు తన రెమ్యూనరేషన్ కూడా పెంచేసారనే టాక్ ఉంది. ఇదే విషయాన్ని థమన్ వద్ద ప్రస్తావిస్తే.. నిర్మాతలే తన పనితనానికి తగిన పారితోషికం ఇస్తున్నారని.. తానెవరినీ ఇంత కావాలని ఎప్పుడూ అడగలేదని చెబుతున్నారు. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో థమన్ తన రెమ్యూనరేషన్ గురించి మాట్లాడారు.''నా వర్క్ చూసి ప్రొడ్యూసర్స్ ఎంత ఇవ్వాలో అంత ఇస్తారు.. సినిమాకు ఇంత కావాలని నేను ఎప్పుడూ ఎవరినీ డిమాండ్ చేయలేదు. చేయను. నా హార్డ్ వర్క్ కు తగిన ఫలం దక్కుతుందని నేను నమ్ముతాను. అందులోనూ నాకు మొహమాటం భయం ఎక్కువ. అందుకే ఎవరినీ డిమాండ్ చేయలేను'' ''ఫస్ట్ మనం వర్క్ బాగా చేస్తే ప్రొడ్యూసర్స్ కు డబ్బులు వస్తాయి. అంతకంటే సంతోషం ఏముంటుంది? వాళ్ళు నెక్స్ట్ ప్రాజెక్ట్ కు అవకాశం ఇస్తున్నారు అంటే అది గొప్ప కదా.. ప్రొడ్యూసర్స్ గొప్పవాళ్ళు. కరోనా టైంలో ఎంత నష్టపోయినా సినిమా మీద ప్యాషన్ తో మళ్ళీ సినిమాలు చేస్తున్నారు. అందుకే వాళ్లకు మనం సపోర్ట్ చెయ్యాలి'' అని థమన్ చెప్పుకొచ్చారు.

# ఆర్ ఆర్ ఆర్ సినిమా పై రాజమౌళి కీలక వ్యాఖ్యలు!




రామ్ చరణ్, జూనియర్ ఎన్టీఆర్ లు హీరోలుగా రాజమౌళి దర్శకత్వంలో తెరకెక్కుతున్న తాజా చిత్రం రౌద్రం రణం రుధిరం. అల్లూరి సీతారామరాజు పాత్రలో రామ్ చరణ్, కొమురం భీం పాత్రలో జూనియర్ ఎన్టీఆర్ లు నటిస్తున్నారు. అలియా భట్, ఒలివియా మోరిస్ లు ఈ చిత్రం లో హీరోయిన్స్ గా నటిస్తుండగా, అజయ్ దేవగన్, శ్రియ శరణ్, సముద్ర ఖని లు ఈ చిత్రం లో కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఎంఎం కీరవాణి సంగీతం అందిస్తున్న ఈ చిత్రాన్ని డివివి ఎంటర్ టైన్మెంట్స్ బ్యానర్ పై డివివి దానయ్య భారీ బడ్జెట్ తో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.పలు బాషల్లో ఈ చిత్రాన్ని వచ్చే ఏడాది జనవరి 7 వ తేదీన ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేసేందుకు చిత్ర యూనిట్ సన్నాహాలు చేస్తుంది. ఈ మేరకు అందుకు సంబంధించిన ప్రమోషన్స్ ను షురూ చేయడం జరిగింది. ఈ చిత్రం నుండి ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలు, వీడియోలు, పాటలు ప్రేక్షకులను అభిమానులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. తాజాగా ఈ చిత్రం నుండి జనని వీడియో సాంగ్ ను చిత్ర యూనిట్ విడుదల చేయనుంది.అయితే తమిళం లో ఈ వీడియో ఉయిరే గా విడుదల కానుంది. ఈ వీడియో విడుదల సందర్భంగా ఎస్ ఎస్ రాజమౌళి పలు కీలక వ్యాఖ్యలు చేయడం జరిగింది. ఆర్ ఆర్ ఆర్ మూవీ యాక్షన్ సీక్వెన్స్ లతో నిండి ఉంటుంది. కానీ కోర్ లో మాత్రం ఎమోషనల్ కరెంట్ గా రన్ అవుతూ ఉంటుంది అని తెలిపారు. అది తన పాలసీ అంటూ రాజమౌళి చెప్పుకొచ్చారు.

# మెగా ఆచార్య ఓటీటీ అప్డేట్




మెగాస్టార్ చిరంజీవి.. కొరటాల శివ ల కాంబోలో రూపొందిన ఆచార్య సినిమా విడుదలకు సిద్ధంగా ఉంది. ఇతర భారీ సినిమాలు వరుసగా విడుదలకు సిద్దంగా ఉన్న కారణంగా ఆచార్య ను వచ్చే ఏడాది ఫిబ్రవరిలో విడుదల చేయబోతున్నట్లు ఇప్పటికే అధికారికంగా ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ సినిమాపై అంచనాలు భారీగా ఉన్న నేపథ్యంలో అన్ని ఏరియాల్లో కూడా పెద్ద ఎత్తున బిజినెస్ ఉన్నట్లుగా తెలుస్తోంది. మెగాస్టార్ చిరంజీవి అంటే సాధారణంగా అంచనాలు మామూలుగా ఉండవు అలాంటిది ఈ సినిమాలో రామ్ చరణ్ కీలక పాత్రలో నటించాడు. తండ్రీ కొడుకులు కలిసి నటించిన సినిమా అవ్వడం వల్ల అన్ని ఏరియాల్లో కూడా ఈ సినిమా రికార్డు స్థాయి వసూళ్లు దక్కించుకోవడం ఖాయం అంటూ ట్రేడ్ విశ్లేషకులు నమ్మకంగా ఉన్నారు. అన్ని ఏరియాల్లో కూడా ఈ సినిమా భారీ మొత్తాలకు అమ్ముడు పోతున్నట్లుగా తెలుస్తోంది. తెలుగు రాష్ట్రాలతోపాటు ఓవర్సీస్ లో ఇంకా ఇతర ఏరియాల్లో కూడా ఆచార్య సినిమా మంచి బిజినెస్ ను చేస్తుందట. సినిమా భారీ విజయాన్ని సొంతం చేసుకుంటుందనే నమ్మకం ఉన్నది కనుక బయ్యర్లు భారీ మొత్తానికి కొనుగోలు చేస్తున్నారని తెలుస్తోంది. తాజాగా ఈ సినిమాను అమెజాన్ ప్రైమ్ వారు ఓటీటీ స్ట్రీమింగ్ కోసం కొనుగోలు చేయడం జరిగింది.పోస్ట్ స్ట్రీమింగ్ కు గాను ఆచార్య కు భారీ మొత్తంలో అమెజాన్ వారు కట్టబెట్టారని మీడియా వర్గాల ద్వారా సమాచారం అందుతోంది. చిరంజీవి మరియు రాంచరణ్ ల సినిమా అవడం వల్ల బాలీవుడ్ సినిమాల రేంజ్ లో ఈ సినిమాకు రేటు పలికిందంటున్నారు. కేవలం అమెజాన్ మాత్రమే కాకుండా ఇంకా పలు ప్రముఖ ఓటీటీ లు కూడా ఈ సినిమాను కొనుగోలు చేయడం కోసం ప్రయత్నించాయి. కానీ చివరికి నిర్మాతలు అనుకున్న ప్రైస్ అమెజాన్ వారు ఇవ్వడం వల్ల ఆచార్య పోస్ట్ ఓటీటీ స్ట్రీమింగ్ రైట్స్ ను అమెజాన్ వారికి దక్కడం జరిగింది. ఇక ఈ సినిమాలో మెగాస్టార్ చిరంజీవికి జోడీగా కాజల్ అగర్వాల్ నటించిన విషయం తెలిసిందే. ఇదే సమయంలో రామ్ చరణ్ కు జోడిగా కియారా అద్వానీ నటించింది.నక్సలైట్ ఉద్యమం తో పాటు ఒక ఆసక్తికర కథను దేవాలయాల నేపథ్యంలో చూపించడంలో దర్శకుడు కొరటాల శివ సఫలం అయ్యాడని చిత్ర యూనిట్ సభ్యులు చాలా నమ్మకంగా చెబుతున్నారు. ఇప్పటివరకు అపజయం అంటూ ఎరుగని కొరటాల శివ ఈ సినిమాని తెరకెక్కించడం వల్ల కూడా సినిమాకు భారీ బజ్ క్రియేట్ అయింది. కేవలం వంద రోజుల్లో సినిమా చేస్తాం అంటూ ప్రకటించిన కొరటాల శివకు కరోనా అడ్డు రావడంతో చాలా ఆలస్యమైంది.గత ఏడాది విడుదల కావాల్సిన ఈ సినిమా వచ్చే ఏడాది వరకు వేచి చూడాల్సి వచ్చింది. మెగా స్టార్ అభిమానులకు ఫుల్ మీల్స్ లాంటి సినిమా ఇది అని.. మాస్ మసాలా ఎలిమెంట్స్ ను భారీగా అందిస్తుందని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు అంటున్నారు. అలాగే మెగా అభిమానులు ఎప్పటికీ గుర్తుంచుకునేలా చిరంజీవి మరియు రామ్ చరణ్ సినిమా ఉంటుందని కూడా అభిమానులు నమ్మకంతో ఎదురుచూస్తున్నారు.

# 'ప్రాజెక్ట్ కే' తర్వాతే సలార్



యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ వరుస సినిమాలతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. వందల కోట్ల బడ్జెట్ సినిమాలను ఏడాదికి రెండు మూడు విడుదల చేసేలా ప్రభాస్ ప్లాన్ తో ముందుకు సాగుతున్నాడు. ఇప్పటికే పూర్తి అయిన రాధే శ్యామ్ సినిమాను వచ్చే ఏడాది సంక్రాంతికి జనవరిలో విడుదల చేయబోతున్నారు. మరో వైపు ఆదిపురుష్ సినిమా చిత్రీకరణ పూర్తి అయ్యింది. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ మరియు వీఎఫ్ఎక్స్ వర్క్ జరుగుతోంది. ఆ రెండు సినిమాలు వచ్చే ఏడాదిలో విడుదల కాబోతున్నాయి. ఇక ప్రభాస్ కేజీఎఫ్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో చేస్తున్న సలార్ సినిమా చిత్రీకరణ ఇప్పటికే సగం వరకు పూర్తి అయినట్లుగా సమాచారం అందుతోంది.ఆదిపురుష్ సినిమా చిత్రీకరణ పూర్తి అయిన వెంటనే ప్రశాంత్ నీల్ తో కలిసి సలార్ షూటింగ్ లో ప్రభాస్ పాల్గొంటాడని అంతా భావించారు. కాని అనూహ్యంగా ప్రాజెక్ట్ కేను ప్రభాస్ మొదలు పెట్టబోతున్నట్లుగా సమాచారం అందుతోంది. డిసెంబర్ 2 నుండి ప్రాజెక్ట్ కే సినిమాను పట్టాలెక్కించేలా ప్లాన్ చేస్తున్నారు. ఇప్పటికే ఒక షెడ్యూల్ ను దర్శకుడు నాగ్ అశ్విన్ పూర్తి చేశాడు. అమితాబచ్చన్ పై ఆ షెడ్యూల్ ను తెరకెక్కించారు. డిసెంబర్ 2 నుండి ప్రభాస్ మరియు కీలక నటీ నటులు కూడా షూటింగ్ లో పాల్గొనబోతున్నారు. ప్రాజెక్ట్ కే సినిమా షూటింగ్ డిసెంబర్ 2న ప్రారంభం కాబోతున్న షెడ్యూల్ పూర్తి అయిన తర్వాత మళ్లీ సలార్ ను మొదలు పెట్టే అవకాశాలు ఉన్నాయంటూ వార్తలు వస్తున్నాయి. విశ్వసనీయంగా అందుతున్న సమాచారం ప్రకారం ప్రాజెక్ట్ కే ను వచ్చే ఏడాది చివరి వరకు పూర్తి చేసేలా ప్లాన్ చేస్తున్నారట.ప్రాజెక్ట్ కే మొదటి షెడ్యూల్ తర్వాతే సలార్ సినిమాను ప్రారంభించి ముగించబోతున్నట్లుగా తెలుస్తోంది. ప్రాజెక్ట్ కేను పాన్ వరల్డ్ మూవీగా తీర్చి దిద్దుతున్నారు. దర్శకుడు ఈ సినిమాకు అంతర్జాతీయ స్థాయి వీఎఫ్ఎక్స్ ను వాడుతున్నాడట. అందుకే షూటింగ్ కాస్త స్పీడ్ గా చేసి ఆ తర్వాత వీఎఫ్ఎక్స్ వర్క్ విషయంలో మెల్లగా క్వాలిటీగా చేయించాలని భావిస్తున్నారు. మొత్తానికి ప్రాజెక్ట్ కే సినిమా చిత్రీకరణ ప్రారంభం అవ్వబోతుందనే వార్త అభిమానులకు మరియు ఇండస్ట్రీ వర్గాల వారికి ఆసక్తిని రేకెత్తిస్తోంది. ప్రాజెక్ట్ కే లో బాలీవుడ్ స్టార్ హీరోయిన్ దీపిక పదుకునే నటిస్తున్న విషయం తెల్సిందే.



# రిపబ్లిక్ పై మీరు చూపిస్తున్న ప్రేమకు ధన్యవాదాలు: సాయి ధరమ్ తేజ్

సాయి ధరమ్ తేజ్ హీరోగా దేవకట్టా దర్శకత్వంలో పొలిటికల్ డ్రామా గా తెరకెక్కిన చిత్రం రిపబ్లిక్. జే బీ ఎంటర్ టైన్మెంట్స్ జీ 5 స్టూడియోస్ సంయుక్తంగా నిర్మించిన ఈ చిత్రం లో రమ్య కృష్ణ, జగపతి బాబు, ఐశ్వర్య రాజేష్ లు కీలక పాత్రల్లో నటించారు. ఈ చిత్రం థియేటర్ల లో విడుదల అయి విమర్శకుల నుండి, ప్రేక్షకుల నుండి ప్రశంసలు దక్కించుకుంది. ఈ చిత్రం తాజాగా జీ 5 లోకి రావడం జరిగింది. డిజిటల్ ప్రీమియర్ గా జీ 5 లోకి రావడం తో సాయి ధరమ్ తేజ్ అభిమానులు, ప్రేక్షకులు ఈ చిత్రాన్ని చూస్తున్నారు. సోషల్ మీడియాలో సైతం సినిమా బావుంది అంటూ ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. అయితే తాజాగా రిపబ్లిక్ చిత్రం జీ 5 లో ప్రసారం అవుతుండటం పట్ల సాయి ధరమ్ తేజ్ సోషల్ మీడియా వేదిక గా కీలక వ్యాఖ్యలు చేయడం జరిగింది. రిపబ్లిక్ చిత్రం పై మీరు చూపిస్తున్న ప్రేమకు ధన్యవాదాలు అని అన్నారు. ఈ శుక్రవారం నాకు చాలా స్పెషల్ అని అన్నారు. అంతేకాక రిపబ్లిక్ టీమ్ తో సినిమాను చూస్తున్న వీడియో ను షేర్ చేయడం జరిగింది.

# ఉత్కంఠ సన్నివేశాలతో 83 టీజర్ విడుదల!




రన్ వీర్ సింగ్ హీరోగా కబీర్ ఖాన్ దర్శకత్వం లో స్పోర్ట్స్ డ్రామా గా తెరకెక్కుతున్న తాజా చిత్రం 83. లెజెండరీ క్రికెటర్ కపిల్ దేవ్ సారథ్యం లో 1983 లో టీమ్ ఇండియా వరల్డ్ కప్ ను తొలి సారిగా కైవసం చేసుకుంది. ఇందుకు సంబంధించిన కొన్ని కీలక సన్నివేశాల ఆధారం గా కపిల్ దేవ్ ఎదుర్కొన్న ఒడిదుడుకుల సమాహారం గా ఈ 83 చిత్రం ఉండనుంది. ఈ చిత్రం కోసం హీరో రన్ వీర్ సింగ్ ఎంతో కష్ట పడ్డారు. ఈ చిత్రం నుండి విడుదల అయిన ప్రచార చిత్రాలు ప్రేక్షకులను, అభిమానులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. తాజాగా ఈ చిత్రం నుండి టీజర్ ను చిత్ర యూనిట్ విడుదల చేయడం జరిగింది. ఈ టీజర్ లో 1983 కి సంబంధించిన ఫైనల్ మ్యాచ్ సన్నివేశాలను చూపించడం జరిగింది. పాన్ ఇండియా మూవీ గా తెరకెక్కుతున్న ఈ చిత్రం పై సర్వత్రా ఆసక్తి నెలకొంది. రిలయన్స్ ఎంటర్టైన్మెంట్, ఫాంటమ్ ఫిల్మ్స్, విబ్రి మీడియా, కే ఏ ప్రొడక్షన్స్, నదియావాల గ్రాండ్ సన్ ఎంటర్ టైన్మెంట్, కబీర్ ఖాన్ బ్యానర్ ల పై ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రం పై భారీ అంచనాలు నెలకొన్నాయి.

**Master Key TV**
**(Ambedkar TV Channels)**

మీ నియోజకవర్గంలో టీవీ ఛానల్ కు మీరే ఓనర్ కావాలనుకుంటున్నారా..?
అయితే రండి.... మాస్టర్ కి టీవీ ఛానల్ పిలుస్తోంది

పూలే అంబేడ్కర్ రాజ్యాధికారం సాధించాలంటే అంబేడ్కర్ భావజాలంతో పనిచేసే సోషల్ లీడర్స్ ( BC,SC,ST, అభ్యుదయ వాదులు,దళిత రత్నం)కు, నియోజకవర్గం ప్రజలతో మమేకమై ఎవరైతే అవినీతి, అక్రమాలపై అలుపెరగని పోరాటం చేస్తారో.. అట్టి వారికి .... మాస్టర్ కి టీవీ (అంబేడ్కర్ TV ) ఛానల్ అవకాశం కల్పిస్తుంది

అసెంబ్లీ కంటెంట్ ఓనర్/ కోఆర్డినేటర్ గా నియామకం అయితే వచ్చే లాభాలు:

1. మీ ఆలోచనలకు అక్షరరూపంమిచ్చి మీ ఆశయాలకు అనుగుణంగా మీ నియోజకవర్గంలో మీ గొంతును బలంగా వినిపించే అవకాశం కల్పిస్తున్నాం.
2. కంపెనీ ఐడి ఇవ్వబడును.
3. ఛానల్ లోగో ఇవ్వబడును.
4. 30,000/- పారితోషకం ఇవ్వబడును. (for Financial year calendar only)
5. రిపోర్టర్స్ కు 30,000/- పారితోషికం ఇవ్వబడును.(for Financial year calendar only)
6. 1000 క్యాలెండర్స్ ఇవ్వబడును.
7. సంవత్సర కాలంపాటు రోజుకు ఒక వార్త ప్రచారం చేయబడును.
8. ఒక సంవత్సర కాలంపాటు మా చానల్ తరపున ఆ నియోజకవర్గం మీద వార్తా హక్కును కల్పించబడును.
9. రిపోర్టర్ ను అపాయింట్ చేసుకునే అధికారం ఇవ్వబడును.
10. మీరు అపాయింట్ చేసిన రిపోర్టర్ కి యాడ్స్ మీద 25% ప్యాకేజీ అయితే 40% కమిషన్ ఇవ్వబడును.
11. రిపోర్టర్ చేసిన బిజినెస్ మీద మీకు10% కమిషన్ ఇవ్వబడును.

అసెంబ్లీ కంటెంట్ ఓనర్/ కోఆర్డినేటర్ గా నియామకం అయితే చేయవలసిన విధులు:
2,52,000/- విలువచేసే ఫైనాన్షియల్ ఇయర్ క్యాలెండర్ చేయవలెను.

Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printing at : Unyted Publications, From H.no: #5+-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16 ANDHRAPRADESH, India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com